teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 368 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 12 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## జ్యుడీషియల్ సర్వీస్ రూల్స్‌ను సవాల్ చేస్తూ వ్యాజ్యాల దాఖలు

### రూల్స్ కరెక్ట్‌ఏ అంటూ కొట్టేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

### పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలు సరికాదు : డివిజన్ బెంచ్



తెలంగాణ బ్యూరో, మే 11 (తీన్మార్ న్యూస్)లి రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీస్ రూల్స్ కరెక్టేనని హైకోర్టు పేర్కొంది. సర్వీస్ రూల్స్ నిబంధనల్లోని 2(కె), రూల్ 5.2(ఎ) ను సవాల్ చేసిన పలు పిటిషన్లను జస్టిస్ కె.సుజయ్‌పాల్, జస్టిస్ ఎన్.తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేస్తూ తీర్పు చెప్పింది. తెలంగాణలో ప్రాక్టీస్ చేస్తున్న లాయర్లకే అవకాశం కల్పించేందుకు వీలుగా ప్రాక్టీస్ చేస్తున్న బార్ అసోసియేషన్ సర్టిఫికెట్‌ను సమర్పించాలన్న నిబంధన సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకమన్న పిటిషనర్ల వాదన చట్ట వ్యతిరేకమని

మిగతా 2 లో



## ప్రభుత్వ ఉద్యోగుల HRAపై సుప్రీం కోర్ట్ కీలక తీర్పు

### అద్దె రహిత గృహంలో ఉంటే HRA క్లయిమ్ కి అనర్హులు

### అప్పీలుదారుపై రూ.3,96,814 రికవరీ నోటీసును సమర్థిస్తూ తీర్పు

**ఆదాయపు పన్ను, మినహాయింపులకు సంబంధించిన అనేక విషయాలపై ఎల్లప్పుడూ గందరగోళం కొనసాగుతూనే ఉంటుంది. చాలా సందర్భాల్లో నోటీసులు పొందిన వ్యక్తులు వాటిని చాలెంజ్ చేస్తూ కోర్టులకు వెళుతుంటారని మనందరికీ తెలిసిందే. తాజాగా హౌస్ రెంట్ అలవెన్స్ విషయంలో సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. రిటైర్డ్ ప్రభుత్వోద్యోగి అయిన తన తండ్రికి కేటాయించిన అద్దె రహిత వసతి గృహంలో ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగికి ఇంటి అద్దె అలవెన్స్ (HRA) క్లెయిమ్ చేసే అర్హత లేదని ఇటీవల సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.**

న్యూ ఢిల్లీ, మే 11 (తీన్మార్ న్యూస్): న్యాయమూర్తులు BR గవాయ్, సందీప్ మెహతా ధర్మాసనం అప్పీలుదారుపై HRA రికవరీ నోటీసును సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. వాస్తవానికి జమ్మూ అండ్ కాశ్మీర్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 1992 ప్రకారం పదవీ విరమణ చేసిన వారు HRA క్లెయిమ్ చేయలేరు. అందువల్ల హెచ్‌ఆర్‌ఏగా గతంలో క్లెయిమ్ చేసిన రూ.3,96,814/- చెల్లించాలని అప్పీలుదారుకు రికవరీ నోటీసు జారీ చేయటాన్ని కోర్టు సమర్థించింది. వాస్తవానికి 30 ఏప్రిల్ 2014న సేవల నుంచి పదవీ

మిగతా 2 లో

# లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

## ఎన్నికల నేపథ్యంలో 320 కోట్ల నగదు, ఉచితాలను స్వాధీనం

## రాష్ట్రంలో 35,808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు

**9900 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్‌గా గుర్తించిన ఈసీ**

**హోం వోటింగ్ ద్వారా పాల్గొననున్న 20 వేల మంది ఓటర్లు**

**13 నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ సమయాల్లో మార్పులు**

**తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 13వ తేదీన జరగనున్న లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్రంలో 3.32కోట్ల మంది ఓటుహక్కు వినియోగానికి వీలుగా 35,808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శనివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల ప్రచారం ఈరోజుతో పూర్తికావటంతో తదుపరి ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు తెలిపారు.**

హైదరాబాద్, మే 11 (తీన్మార్ న్యూస్): ఆదివారం ఉదయం నుంచి పోల్ టీంలు బయలుదేరుతాయన్నారు. మే 13వ తేదీన ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. పోలింగ్ నాడు 13 నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల పరిధిలో మినహా పోలింగ్ ఉదయం 7నుండి 6గంటల వరకు జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లోని

మిగతా 2 లో





## రాష్ట్ర ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వీడియో ద్వారా సందేశం

**రాజ్యాంగ స్ఫూర్తికి రక్షగా ఇండియా కూటమిని గెలిపించాలని : రేవంత్**

**గాడిద గుడ్డు ఇచ్చిన బిజెపికి కర్రు కాల్చి వాత పెట్టాలని వాఖ్యలు**

తెలంగాణ బ్యూరో, మే 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో సందేశం ఇచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జరుగుతున్న ఎన్నికలు అన్నారు. ఇవి

మిగతా 2 లో



## టీఎస్ఆర్టీసీలో టీషర్టులు, జీన్స్ ధరించడం బంద్

**టీషర్టులు, జీన్స్ ధరించి విధులకు హాజరుకావద్దని ఆదేశాలు జారీ**

**ఈ తరహా దుస్తులు సంస్థను కించపరిచేలా ఉన్నాయి : సిఎండి**

హైదరాబాద్, మే 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తాజాగా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఆర్టీసీ అధికారులు, ఇతర ఆర్టీసీ ఉద్యోగులు టీషర్టులు, జీన్స్ ధరించి విధులకు

మిగతా 2 లో

## మెట్రో నుంచి వైదొలిగేందుకు ఎల్అండ్‌టీ సిద్ధం

**బస్సుల్లో మహిళలు.. మెట్రోలో పురుషులు అంటూ సంస్థ ప్రతినిధి వాఖ్యలు**

**నష్టాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వినికిడి**



.. వివరాలు 2లో



## ఏ ఆగస్టు 15కు రుణమాఫీ చేస్తారో..

**వచ్చే ఏడాది ఆగస్టు అంటే అప్పుడు ఏం చేయాలి**

**రేవంత్ రెడ్డి చెప్పాలని కేసీఆర్ డిమాండ్**

**కేసీఆర్ మీద తిట్లు దేవుళ్ల మీద ఒట్లు తప్ప ఏం లేదు : కేసీఆర్**

హైదరాబాద్, మే 11 (తీన్మార్ న్యూస్): రైతుల రుణమాఫీపై రేవంత్ సర్కార్‌ను బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిలదీశారు. ఏ ఆగస్టు 15కు మాఫీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. డిసెంబర్ 9న పదిన్నర గంటలకు రుణమాఫీ చేస్తా అన్నాడు రేవంత్ రెడ్డి. చాలా బాధాకరం అనిపిస్తుంది. సీఎం మాట్లాడాల్సిన మాట కాదు అది. ఆయన ధైర్యమా అర్భకత్వామా తెలివి

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ కవితపై ఈడి 200 పేజీల కొత్త ఛార్జిషీట్ దాఖలు

**ఓ వైపు బెయిల్ కోసం ప్రయత్నాలు.. మరోవైపు కొత్త ఛార్జిషీట్ దాఖలు**

**గోవా అసెంబ్లీ ఎన్నికలతో సంబంధం ఉన్నట్లు ఈడీ వెల్లడి**

**అంతా అక్రమంగా ఆర్జించిన డబ్బేనని పేర్కొన్న ఈడీ**

న్యూ ఢిల్లీ, మే 11 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు ఇబ్బందులు మరింత పెరిగాయి. ఒకవైపు బెయిల్ కోసం ఆమె ప్రయత్నాలు సాగిస్తోండగా మరోవైపు కొత్త ఛార్జిషీట్ దాఖలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమెపై కొత్తగా

మిగతా 2 లో



## క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు

### పారామిలటరీ బలగాలతో బందోబస్తు ఏర్పాట్లు

**బందోబస్తు వ్యూహాలు రూపొందించిన పోలీస్ ఉన్నతాధికారులు**

తెలంగాణ బ్యూరో, మే 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు సమాయత్తం అయ్యారు. రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగాలు అందించిన సమాచారంతో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర పారామిలటరీ బలగాలతో పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు

మిగతా 2 లో

## ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ "మావోల వాల్ పోస్టర్ల" కలకలం

**వెంకటాపురం-వాజేడు కార్యదర్శి పేరుతో ప్రత్యక్షమైన కరపత్రాలు**

**ఎన్నికలను బహిష్కరించాలని కరపత్రాల ద్వారా పిలుపు**

.. వివరాలు 2లో



## జైలు నుంచి విడుదలైన ఢిల్లీ సీఎం మోదీపై తీవ్ర విమర్శలు

**ఆమ్‌ఆద్మీ పార్టీ వేధింపులకు గురిచేశారని వాఖ్యలు**

**మోదీ అమలు చేస్తున్న ఆపరేషన్ వన్ నేషన్ వన్ లీడర్ అంటూ వాఖ్యలు**



# లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

మూడు పోలింగ్ కేంద్రాల్లో 10,12,14 మంది ఓటర్లు ఉండగా, 13 పోలింగ్ కేంద్రాల్లో 25 మందిలోపు ఓటర్లు, 23పోలింగ్ కేంద్రాల్లో 50లోపు ఓటర్లు ఉన్నారని తెలిపారు.

**9900 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్‌గా గుర్తించిన ఈసీ**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9900 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్‌గా గుర్తించామని అక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 12 వేల మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ చేస్తున్నట్టు వెల్లడించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో సాయంత్రం నాలుగు గంటలకు




పోలింగ్ పూర్తి కానుందని తెలిపారు.

**320 కోట్ల రూపాయల నగదు, ఉచితాలను స్వాధీనం**

ఎన్నికల పోలింగ్ క్రమంలో రాష్ట్రంలో మొత్తం 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని, దీని కారణంగా నలుగురి కంటే ఎక్కువ మంది కలిసి ఉండరాదని, ఎన్నికల మెటీరియల్ మరియు ఎన్నికలకు సంబంధించిన బల్క్ ఎస్ఎంఎస్‌లను ప్రదర్శించడం పూర్తిగా నిషేధించబడిందని %జజూ% తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు మొత్తం సుమారు 320 కోట్ల రూపాయల నగదు, ఉచితాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**పోలింగ్ విధుల్లో లక్షా 90 మంది సిబ్బంది**

లక్షా 90 మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొంటారని, 161 కంపెనీల కేంద్ర సాయుధ దళాలు మరియు పారా మిలిటరీ బలగాలతో పాటు మొత్తం 70 వేల మంది సిబ్బందిని ఎన్నికల విధులకు కేటాయించినట్లు తెలిపారు. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు బ్యాలెట్ యూనిట్లలో ప్రదర్శించబడే అభ్యర్థుల క్రమాన్ని తనిఖీ చేయాలని, సరైన వారిని ఎంపిక చేసుకోవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**20 వేల మంది ఓటర్లు హోం వోటింగ్**

పోలింగ్ స్టేషన్ వివరాలను తెలుసుకునేందుకు 1950లో ఎస్ఎంఎస్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్నికి మౌలిక వసతులను అందుబాటులో ఉంచినట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు 20 వేల మంది ఓటర్లు హోం వోటింగ్ వేశారన్నారు. గతేడాది నవంబరులో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన కేంద్రాల్లోనే ఓటు వేయవేచ్చని పేర్కొన్నారు.

## ఏ ఆగస్టు 15కు రుణమాఫీ చేస్తారో..

### మొదటి పేజీ తరువాయి

తక్కువతనమా అనేది అర్థం అయితలేదు. ఒక సంవత్సరం దోపిడీని ఆపేస్తే రూ. 40 వేల కోట్లు రుణమాఫీని ఎడమ చేతితో మాఫీ చేస్తాను అంటుండు రేవంత్ రెడ్డి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో చూశాను. ఒక వ్యక్తి మూర[illegible]త్వానికి అవధులు ఉంటాయి. మీడియా ముందు ఒళ్లు మరిచి మాట్లాడకూడదు. ఇది సోషల్ మీడియా యుగం. జాగ్రత్తగా మాట్లాడాలని కేసీఆర్ హెచ్చరించారు.

**వచ్చే ఏడాది ఆగస్టు అంటే అప్పుడు ఏం చేయాలి.**

ఏ ఊరుకు పోతే ఆ దేవుని మీద ఒట్టు పెట్టుకోవడం అలవాటు అయిపోయింది. రైతు రుణమాఫీకి డిసెంబర్ 9 పోయింది. ఇప్పుడు ఆగస్టు 15 అని అంటుడు. మరి తెలివిగా ఏ ఆగస్టు 15 చెప్పడం లేదు. అర్థమైతలేదు. వచ్చే ఏడాది ఆగస్టు అంటే అప్పుడు ఏం చేయాలి. బస్సు యాత్ర చేస్తున్నప్పుడు మధ్యాహ్నం సమయంలో చాలా మంది రైతులు కలిశారు. రైతుల అడ్వాన్స్‌గా అనుమానం వ్యక్తం చేశారు. ఏ ఆగస్టు అని అడిగారు అని కేసీఆర్ గుర్తు చేశారు.

**వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం**

వ్యవసాయా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం రావడమే మాకు శాపంగా మారిందని రైతులు భావించారు. రైతు భరోసా, రుణమాఫీ లేదు. ఒట్లు పెట్టుకోవడం పెద్ద జోక్ అయిపోయింది. కేసీఆర్ మీద తిట్లు దేవుళ్ల మీద ఒట్లు తప్ప ఏం లేదు. పంటలు ఎండిపోయాయి. అక్కడక్కడ పండిన ధాన్యాన్ని కూడా కొంటలేరు. చెరువులు, చెక్ డ్యామ్‌లు నింపలేదు. బోర్లు వేసి లక్షల రూపాయాలు వేస్ట్ చేసుకున్నారు రైతులు. భూగర్భ జలాలు పడిపోయాయి. సాగు నీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయాయి. చెరువుల్లో నీళ్ల లేక చేపలు చనిపోయాయి. ఇదంతా షార్ట్ పీరియడ్‌లో జరిగిపోయింది. చేపలు పట్టుకోవడం ఇబ్బందిగా మారింది నీళ్ల వదలాలని గతంలో మమ్మల్ని అడిగారు. ఇప్పుడేమో నీళ్ల లేక చేపలు చనిపోయాయని కేసీఆర్ తెలిపారు.

**బోనస్ బోగస్ అయింది.**

ధాన్యానికి క్వింటాల్‌కు బోనస్ 500 ఇస్తామన్నారు. బోనస్ మాటనే లేదు. బోనస్ బోగస్ అయింది. రైతులు ఆగ్రహం మీద ఉన్నారు. బోనస్ పక్కన పెడితే మద్దతు ధర ఇప్పించమని రైతులు అడుగుతున్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాబోతోంది. వాళ్ల దుష్ప్రపరిపాలన వారికి శాపంగా మారుతుందన్నారు కేసీఆర్.

**రైతుబంధు ఎగబెట్టాలని కుంటిసాకులు**

రైతుబంధు విషయంలో రైతులను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. ఏదైనా పథకం అమలు చేస్తే దాని గురించి ప్రభుత్వం కుండబద్దలు కొట్టినట్లు చెప్పాలి. రైతుబంధు విధానం మారుస్తామని, సాగు చేసినోడికే రైతుబంధు వేస్తామంటున్నారు. రైతుబంధు ఇవ్వకుండా ఎగొట్టాలని చూస్తున్నారు. రైతుబంధు అమలు చేస్తే రూ. 22 వేల కోట్లు వేయాలి. దానికి భయపడి ఎగబెట్టాలని కుంటిసాకులు చెబుతున్నారు. శాటిలైట్ ద్వారా పరిశీలించి పంట సాగు చేసినోడికే ఇస్తామంటున్నారు. పంట వేసినట్లు మళ్లీ వ్యవసాయ అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వాలి. మళ్లీ లావో అంటరు. రేపు రైతుబంధును పెయిల్యూర్ చేయాలని ప్రభుత్వం ఉన్నదని రైతులకు తెలిసిపోయింది. కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారు అని కేసీఆర్ నిప్పులు చెరిగారు.

## జైలు నుంచి విడుదలైన ఢిల్లీ సీఎం మోదీపై తీవ్ర విమర్శలు

న్యూ ఢిల్లీ, మే 11 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టై శుక్రవారం జైలు నుంచి విడుదలైన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్. లోక్‌సభ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. తొలి రోజే (శనివారం) అధికార బీజేపీపైన, ప్రధాని నరేంద్రమోదీపైన ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మరే పార్టీ కూడా ఆమ్‌ఆద్మీ పార్టీ అంతగా వేధింపులకు గురికాలేదని అన్నారు. అధికార బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీ ఆమ్‌ఆద్మీ పార్టీని హింసించడమే ప్రధానమైన పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ ఎక్కడ మాట్లాడినా తాను అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నానని చెబుతూ ఉంటాడని, వాస్తవానికి ఆయన పార్టీలోనే దొంగలు ఉన్నారని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. పది రోజుల క్రితం కూడా కుంభకోణానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని బీజేపీలో చేర్చుకున్నారని, అంతేగాక అతనికి డిప్యూటీ సీఎం పదవిని, మంత్రి పదవిని కట్టబెట్టారని విమర్శించారు. నిజంగా ప్రధాని మోదీ అవినీతిపై పోరాడాలని ఉంటే అది ఎలాగో ఈ కేజ్రీవాల్ నుంచి నేర్చుకోవాలని సూచన చేశారు. తాము ఢిల్లీలో అధికారం చేపట్టిన తర్వాత ఒక మంత్రి అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు లభించాయని, దాంతో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసి, జైలుకు పంపించామని అర్వింద్ కేజ్రీవాల్ చెప్పారు. పంజాబ్‌లో కూడా ఆప్ సర్కారు ఏర్పాటైన తర్వాత ఒక అవినీతి మంత్రిని జైలుకు పంపామని తెలిపారు. అవినీతిపై పోరాటం అంటే అలా ఉండాలని, కానీ మీరు దొంగలందరినీ మీ పార్టీలో చేర్చుకుంటున్నారని, కానీ కేజ్రీవాల్‌ను మాత్రం జైలుకు పంపించారని విమర్శించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అవినీతిపై పోరాటం కాదని ఆయన అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే దేశంలో తమకు అడ్డుగా ఉన్న ఎవరినైనా అరెస్టు చేయవచ్చని మోదీ సర్కారు భావించిందని ఆరోపించారు. అవినీతిపై పోరాటం పేరుతో మోదీ అమలు చేస్తున్న ఈ ఆపరేషన్ పేరు వన్ నేషన్ వన్ లీడర్ అని విమర్శించారు.

## ఎమ్మెల్సీ కవితపై ఈడి 200 పేజీల కొత్త ఛార్జిషీట్ దాఖలు

### మొదటి పేజీ తరువాయి

ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇందులో కవిత పేరును చేర్చారు. ఇదే కేసుతో సంబంధం ఉన్న మరో నలుగురు- దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, ఛన్‌ప్రీత్ సింగ్, అరవింద్ సింగ్ పేర్లను కూడా ఈ ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం మనీలాండరింగ్ కేసులో మొత్తం మీద ఇది ఏడో ఛార్జిషీట్. ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కేసులో తొలిసారిగా మార్చి 15వ తేదీన అరెస్టయ్యారు కవిత. అప్పట్లో ఆమెపై ఈడీ అధికారులు ఛార్జిషీట్ నమోదు చేశారు. 60 రోజుల్లోపల నిందితులకు శిక్ష పడకపోతే మళ్లీ కొత్త ఛార్జిషీట్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 15వ తేదీ నాటికి దీని కాల వ్యవధి ముగుస్తోన్నందున కొత్తగా ఛార్జిషీట్ పెట్టారు. ఇప్పటి వరకు జరిగిన విచారణ వివరాలను ఇందులో పొందుపరిచారు. 2022 నాటి గోవా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కవిత ప్రచార వ్యవహారాలు, దానికి అయ్యే ఖర్చును హ్యాండిల్ చేశారని ఈడీ అధికారులు తాజాగా తమ ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఆ మొత్తం అంతా కూడా అక్రమంగా ఆర్జించిన డబ్బేనని తేల్చారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు పాల్పడిన ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు కవిత. 100 కోట్ల రూపాయల మొత్తాన్ని ఆమ్ ఆద్మీ పార్ట నాయకులకు చెల్లించినట్లు ఆమెపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగుతున్నారు. తీహార్ జైలులో ఉంటూ విచారణను ఎదుర్కొంటోన్నారు. ఈడీ కేసులో ఈ నెల 14, సీబీఐ కేసులో ఈ నెల 20వ తేదీ వరకు ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగాల్సి ఉంది. బెయిల్ కోసం కవిత ప్రయత్నాలు సాగిస్తోన్నప్పటికీ.. అవి విజయవంతం కావట్లేదు. బెయిల్ ఇవ్వడానికి ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం నిరాకరించింది. ఈ క్రమంలో బెయిల్ కోసం కవిత తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్లను వేశారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాదులు మోహిత్ రావు, దీపక్ నగర్ ఈ పిటీషన్లను దాఖలు చేశారు. వాటిని విచారణకు స్వీకరించింది ఢిల్లీ హైకోర్టు. న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత శర్మ బెంచ్ విచారణ చేపట్టనుంది.

## ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ "మావోల వాల్ పోస్టర్ల" కలకలం

తెలంగాణ బ్యూరో, మే 11తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధమవుతున్న వేళ మావోయిస్టు పార్టీ కరపత్రాలు, వాల్ పోస్టర్లు కలకలం సృష్టించాయి. పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చిన మావోయిస్టులు తెలంగాణ %-% ఛత్తీస్గఢ్ సరిహద్దులో కరపత్రాలతో ఖాకీలకు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాథపురం వై-జంక్షన్ వద్ద ఈ వాల్ పోస్టర్లు వెలిశాయి. మావోయిస్టు పార్టీ వెంకటాపురం-వాజేడు ఏరియా మావోయిస్టు కమిటీ కార్యదర్శి పేరుతో కరపత్రాలు, వాల్ పోస్టర్లు ప్రత్యక్షమయ్యాయి. ప్రధాన రహదారిపై అక్కడక్కడ వాల్ పోస్టర్లు వదిలి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించాలని ఈ వాల్ పోస్టర్ల ద్వారా మావోయిస్టులు ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వాల్ పోస్టర్లను తొలగించిన పోలీసులు మావోయిస్టుల కదలికలపై నిఘా ముమ్మరం చేశారు. ఏజెన్సీలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేకచర్యలు ఏర్పాటు చేశారు. తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఎన్నికల అధికారులు. ఇలాంటి తరుణంలో ఈ పోస్టర్లు, కరపత్రాల అంశం ఓటర్లను కలవరపెడుతోంది. పోలింగ్ సజావుగా జరుగుతుందా లేక ఏవైనా హింసాత్మక ఘటనలు జరుగుతాయా అన్న అనుమానం రేకెత్తుతోంది. అయితే వీటిని ఎన్నికల కమిషన్ తిప్పికొడుతోంది. ఎలాంటి అవాఛనీయమైన ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని చెబుతున్నారు. ప్రత్యేక పోలీసు బలగాలతో గస్తీ కాస్తున్నామంటున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చని చెబుతున్నారు. అయితే సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ సాయంత్రం 4 గంటలకే ముగియనుంది.

## మెట్రో నుంచి వైదొలిగేందుకు ఎల్అండ్‌టీ సిద్ధం

హైదరాబాద్, మే 11 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో నుంచి వైదొలిగేందుకు ఎల్అండ్‌టీ సంస్థ సిద్ధమైనట్లు తెలుస్తున్నది. నష్టాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నష్టాలు పెరిగాయి. అయితే, ఇప్పటికిప్పుడు అలాంటి నిర్ణయం ఏమీ లేదని 2026 వరకు విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు ఎల్అండ్‌టీ ప్రెసిడెంట్ ఆర్ శంకర్ ఓ మీడియా సంస్థతో తెలిపారు. అయితే, 65 సంవత్సరాల వరకు విక్రయించేందుకు వీలు లేదన్న ఆయన ఎల్అండ్‌టీకి వస్తున్న నష్టాల నేపథ్యంలో మెట్రో విక్రయానికి వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. సంస్థకు భారీ నష్టాల నేపథ్యంలోనే అమ్మేయాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా చెప్పారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళలకు ఫ్రీ బస్ కారణంగా ఎక్కువగా పురుషులో మెట్రోలో ప్రయాణిస్తున్నారన్నారు ఆయన. మహిళా ప్రయాణికుల సంఖ్య తగ్గిందన్నారు. అదే సమయంలో ఊబర్, ఓలా, రాపిడో తదితర సంస్థతో మెట్రోలో ప్రయాణికుల సంఖ్య తగ్గిందన్నారు. లోటును పూడ్చుకునేందుకు చర్యలు చేపట్టినా ఫలితం ఇవ్వడం లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన ఫ్రీ బస్‌పై ఓ ప్రశ్నకు స్పందిస్తూ ఫ్రీ బస్సు వల్ల మహిళలు అంత బస్సులో ప్రయాణిస్తున్నారని బస్సుల సంఖ్య పెంచకపోవడంతో బస్సుల్లో వెళ్లాల్సిన పురుషులు అందరూ మెట్రోలో ప్రయాణం చేస్తున్నారన్నారు. మెట్రో ప్రయాణం ఆసక్తికరంగా లేదని బస్సులు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి మెయింటేనెన్స్ చేయాల్సి వస్తుందని ఇలా ఫ్రీగా ప్రయాణిస్తున్నప్పుడు బస్సుల మెయింటేనెన్స్ కు డబ్బులు ఎక్కడ నుండి తీసుకువస్తారని ప్రశ్నించారు. రాజకీయ పార్టీ హామీల కోసం పెట్టిన ఈ స్కీం తెలంగాణ రవాణా సంస్థని అప్పుల పాలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఎన్నికల్లో 14 సీట్లలో గెలిపిస్తే దేశంలో తడాఖా చూపిస్తాం

**కేంద్ర రాజకీయాలపై కేసీఆర్ ఇంట్రస్టింగ్ కామెంట్స్**

హైదరాబాద్, మే 11 (తీన్మార్ న్యూస్)లి కేంద్ర రాజకీయాల గులాబీ దళపతి కేసీఆర్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను 14 సీట్లలో గెలిపిస్తే దేశంలో తెలంగాణ తడాఖా చూపిస్తానని అన్నారు కేసీఆర్. శనివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన కేసీఆర్, దేశ రాజకీయాలపై బీజేపీ, కాంగ్రెస్ విధానాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ దేశాన్ని శాసించే స్థాయిలో ఉండాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరారు కేసీఆర్. నెక్స్ దేశాన్ని పాలించేది ప్రాంతీయ పార్టీల శక్తే అని అన్నారు. ద్రావిడ పార్టీలను మనం ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు. జాతీయ రాజకీయాల ప్రస్థానాన్ని తాను కొనసాగిస్తానని ఎన్నికల తరువాత కూటమి కోసం ప్రయత్నం చేస్తామని కేసీఆర్ చెప్పారు. జాతీయ పార్టీలు తమకు మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితిని తీసుకువస్తామన్నారు. మహారాష్ట్రంలో పోటీ చేయాలని అక్కడి ప్రజలు తనను కోరుతున్నారని ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నామని చెప్పారు కేసీఆర్. దేశంలో సన్‌ఫ్లవర్ గ్యాంగ్ (అధికారం ఏ పార్టీదైతే ఆ పార్టీలో చేరేవారు) ఎక్కువైందని విమర్శించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన వారంతా వాళ్ల స్వార్థం కోసం వెళుతున్నారని కేసీఆర్ విమర్శించారు. లక్ష మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీని ఏమీ చేయలేరన్నారు.

**గోబెల్స్ బతికి ఉంటే బీజేపీని చూసి చచ్చిపోయేవాడు**

గోబెల్స్ బతికి ఉంటే బీజేపీని చూసి చచ్చి పోతుండే అని కేసీఆర్ వ్యాఖ్యానించాడు. బీజేపీ మళ్లీ వస్తే పెట్రోల్, డీజిల్ ధర రూ. 400లకు పెరుగుతుందన్నారు. దళితులు, గిరిజనుల మాటనే బీజేపీ నోట రాదని విమర్శించారు. మోదీ దుర్మార్గ ప్రధాన మంత్రి అని మోదీవి అన్నీ జూటా మాటలు అని దుయ్యబట్టారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా అన్ని జూటా మాటలని విమర్శించారు. మోదీ మాటలు అన్ని వట్టి గ్యాస్ ట్రాష్ అన్నారు. మోదీ కాలంలో నిరుద్యోగం మాత్రం బాగా పెరిగిందని విద్వేషపు చర్యలు తప్ప దేశానికి ఆయన చేసింది ఏమి లేదన్నారు. తెలంగాణకు ఎండపెట్టి గోదావరి నీళ్లను ఎవరికో ఇస్తాం అంటున్నారని ఈ కాంగ్రెస్ దద్దమ్మల పాలనలో నాగార్జున సాగర్ మీదకు మనం వెళ్లలేని పరిస్థితి వచ్చిందని తెలంగాణ ప్రజలనుద్దేశించి కేసీఆర్ అన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 200 సీట్లు దాటవన్నారు. అందుకే మోదీ చౌక్కాలు, కమీజ్ లు చింపుకుంటున్నారని విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ పరిస్థితి దిగజారిందన్నారు. ప్రాంతీయ పార్టీల కూటమి దేశాన్ని పాలించే స్థాయికి ఎదుగుతుందన్నారు. బీజేపీకి ఈ రాష్ట్రంలో వన్ ఆర్ నన్ సీట్స్ వస్తాయని సౌత్ ఇండియాలో బీజేపీ కి పది సీట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తొమ్మిది స్థానాల్లో మూడో స్థానంలో ఉందన్నారు.

ఖర్గే హైదరాబాద్ రెండో రాజధాని కావాలని అనడం దుర్మార్గం అని కేసీఆర్ ఖండించారు. అలాంటి పిచ్చి వాళ్లకు ఇక్కడ స్థానం ఇవ్వొద్దంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. టంగ్ ట్విస్టింగ్ మోదీకి వచ్చినంతగా ఎవరికీ రాదన్నారు. బీజేపీ నేతలు చెబుతున్నట్లుగా ముస్లిం రిజర్వేషన్లు తొలగించడం తప్పు అని ఖండించారు. 26 నుంచి 33 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ చెప్పారు.

## రాష్ట్ర ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వీడియో ద్వారా సందేశం

### మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రాశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అంబేద్కర్ రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎదిగారన్నారు. రాజ్యాంగం మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. రిజర్వేషన్ల రహిత దేశంగా మార్చాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాల్సిన భారత్ బీజేపీ కుట్రలకు బలి అవుతోందని మండిపడ్డారు. బీజేపీ వాళ్ళకి ఒకటే పిచ్చి పట్టుకున్నదన్నారు. మనకి పిచ్చి లేపి కత్తులతో పొడుచుకునేటట్టు చేస్తున్నారన్నారు. గాడిద గుడ్డు ఇచ్చిన బిజెపికి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. బీజేపీ మాయలో పడితే, వాళ్ళు అధికారంలో వస్తే రాజ్యాంగం మారుస్తారన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి రిజర్వేషన్లు తీసేస్తారన్నారు. సీఎం కార్యాలయంలో పెత్తనం మొత్తం జగ్గారెడ్డిది అన్నారు. నీలం మధుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో దించిందన్నారు. నీలం మధుకి పటాన్ చెరు నుంచి 50 వేల ఓట్ల మెజారిటీ ఇవ్వాలని తెలిపారు. నీలం మధు, కాట శ్రీనివాస్ జోడెద్దులు, రామలక్ష్మణుల్లా పని చేయండన్నారు. దేశం సంక్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని తెలిపారు. ఈ సారి లోక్ సభ ఎన్నికలు రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్రతో జరుగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ ఇచ్చిన అవకాశాన్ని బిజెపి రద్దు చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. మన మధ్య గొడవలు పెట్టి లాభపడాలని బీజేపీ చూస్తుందని తెలిపారు. ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా గెలిచి ప్రధాని అయ్యాక ఇక్కడ అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు. ఈ పటాన్ చెరు మినీ ఇండియా దేశంలో ఎన్ని భాషలు, కులాలు ఉన్నాయో అందరూ ఇక్కడే కలిసి మెలిసి ఉన్నారన్నారు. చట్ట సభల్లో మాట్లాడలన్న, ఢిల్లీలో మన సమస్యలపై మాట్లాడలన్న నీలం మధు గెలవాలన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ఎలా అభివృద్ధి చేసిందో, 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ అభివృద్ధి చేస్తుందన్నారు.

## టీఎస్ఆర్టీసీలో టీషర్టులు, జీన్స్ ధరించడం బంద్

### మొదటి పేజీ తరువాయి

హాజరుకావద్దని ఆదేశాలు జారీ చేశారు. కొందరు డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఆర్టీసీ ఉద్యోగులు టీషర్టులు, డెనిమ్ ప్యాంట్‌లతో విధులకు వస్తున్నప్పటికీ ఈ తరహా దుస్తులు సంస్థను కించపరిచేలా ఉన్నాయని పేర్కొంటూ ఆర్టీసీ సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఆర్టీసీ అధికారులు, సిబ్బంది అందరూ యూనిఫాం లేదా అధికారిక దుస్తుల్లోనే విధులు నిర్వహించాలని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ప్రతిపాదించారు. ఆర్‌టీసీ ప్రయాణికులకు శుభవార్త అందించింది. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల అనంతరం హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. అంతేకాదు ఏపీలో అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి ఓటర్లు పెద్దఎత్తున ఏపీకి వెళ్తున్నారు. తెలంగాణ %-% ఏపీ మధ్య తిరిగేందుకు 450 ఆర్టీసీ బస్సుల బుకింగ్ పూర్తయినట్లు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. పెద్ద సంఖ్యలో ప్రయాణీకుల రద్దీ కారణంగా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 2,000 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని వివిధ రద్దీ ప్రాంతాల నుండి మొత్తం 2,000 బస్సులు నడుస్తాయి. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 200 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు అధికారులు తెలిపారు.

## జ్యుడీషియల్ సర్వీస్ రూల్స్‌ను సవాల్ చేస్తూ వ్యాజ్యాల దాఖలు

### మొదటి పేజీ తరువాయి

బెంచ్ చెప్పింది. కనీస, గరిష్ట వయోపరిమితిపై పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలు సరికాదని పేర్కొంది. కనీస వయసు నిబంధన వల్ల పట్టా పొందిన అభ్యర్థులు ఏమీ నష్టపోవడం లేదని చెప్పింది. వారికి తగినన్ని అవకాశాలున్నాయని, పట్టా పొందిన వెంటనే సర్వీసులోకి రావాలన్న నిబంధన ఏమీ లేదని కూడా చెప్పింది. నిబంధనల రూపకల్పనపై విచక్షణాధికారం ఉంటుందని తెలిపింది. ఇటీవల బొడుగుల బ్రహ్మయ్య కేసులో ఇదే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేసింది. జూనియర్ సివిల్ జడ్జిల పోస్టుల భర్తీ నిమిత్తం ఏప్రిల్ 10న హైకోర్టు జారీ చేసిన నోటిఫికేషన్ సబబేనని తేల్చి చెప్పింది.

## రూ.4వేల ఆసరా పెన్షన్‌పై మంత్రి పొన్నం కీలక వాఖ్యలు

**లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాతే పంపిణీ**



హైదరాబాద్, మే 11 (తీన్మార్ న్యూస్): రూ.4వేల ఆసరా పెన్షన్ పంపిణీ ఎప్పటినుంచి అనే దానిపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత రూ.4 వేల ఆసరా పింఛన్ల పంపిణీ మొదలవుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడతామన్నారు. శనివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ఈ వివరాలను తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని బీజేపీ చూస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కరీంనగర్ సిట్టింగ్ ఎంపీ, బీజేపీ లోక్‌సభ అభ్యర్థి బండి సంజయ్‌కు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. గత ఐదేళ్లలో లోక్‌సభ నియోజకవర్గానికి బండి సంజయ్ ఏమీ చేయలేదని.. ఆయన రాజకీయాల్లో బిజీగా గడిపారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బండి సంజయ్‌కు కరీంనగర్ ప్రజలు బుద్ధి చెబుతారని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ సర్కారును కూల్చేందుకు బీజేపీ, బీఆర్ఎస్‌లు కుట్ర పన్నాయని పొన్నం ఆరోపించారు. ఈ నెలలో తెలంగాణలోని 'ఆసరా' పింఛనుదారులకు మొదటివారంలోనే పింఛన్లు పడ్డాయి. గతంలో ప్రతినెలా చివరి వారం దాకా పింఛనుదారులు పెన్షన్ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఇకపై ఆ పరిస్థితి లేకుండా సర్కారు అన్ని ఏర్పాట్లు చేసింది. ఇప్పటినుంచి ప్రతినెలా మొదటివారంలోనే పెన్షన్ల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో ప్రతినెలా 1వ తేదీకల్లా దాదాపు 38 లక్షల మంది ఆసరా పెన్షనర్లకు పింఛను పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఆసరా పెన్షన్ల కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బీడీ వర్కర్స్, ఒంటరి మహిళలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు.

## క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు

### మొదటి పేజీ తరువాయి

చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కేంద్ర పారామిలటరీ బలగాలు

హైదరాబాద్ లాంటి సున్నిత ప్రాంతాల్లో మోహరించారు. హైదరాబాద్ నగరంలోని పలు పోలీసు పరేడ్ గ్రౌండ్లలో పోలీసులకు ఎన్నికల విధులను కేటాయించారు. హైదరాబాద్ నగరంతోపాటు సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బందోబస్తుకు సిబ్బందిని నియమించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు ఉన్నతాధికారులు శ్రీనివాసరెడ్డి, తరుణ్ జోషి, మహంతిలు బందోబస్తు వ్యూహాలు రూపొందించారు.

**బందోబస్తు పోలీసులకు శిక్షణ**

హైదరాబాద్ పోలీసు కమిషనరుతో పాటు అదనపు పోలీసు కమిషనర్లు, లా అండ్ ఆర్డర్, హెడ్ క్వార్టర్స్ అండ్ శిక్షణ కమాండెంట్లు పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి హైదరాబాద్ సిటీ పోలీస్‌లోని హోంగార్డులు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన హోంగార్డులకు ఎన్నికల బందోబస్తు విధులకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. శివకుమార్ లాల్ పోలీస్ స్టేడియం, గోషామహల్ స్టేడియాలు బందోబస్తు కోసం వచ్చిన పోలీసులతో కళకళలాడాయి.

**ఎన్నికల విధుల్లో అన్ని విభాగాల పోలీసులు**

ఎన్నికల విధుల్లో లా అండ్ ఆర్డర్, హెడ్ క్వార్టర్స్ అండ్ ట్రైనింగ్, హైదరాబాద్ సిటీ పోలీస్, టీఎస్ న్యాబ్, ట్రాఫిక్, ఉమెన్ సేఫ్టీ వింగ్, సీసీఎస్ విభాగాలకు చెందిన పోలీసు అధికారులను నియమించారు. పోలింగ్ సందర్భంగా అక్రమ మద్యం, నగదు పంపిణీ, ఉచిత బహుమతుల పంపిణీపై దృష్టి సారించాలని నగర పోలీసు కమిషనర్ శ్రీనివాసరెడ్డి కోరారు.

**లాడ్జీలు, కల్యాణ మండపాలను తనిఖీ చేయండి**

లాడ్జీలు, కల్యాణ మండపాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. ఈవీఎంల భద్రతపై ప్రాధాన్యమివ్వాలని కోరారు. రిటర్నింగ్ అధికారులు జారీ చేసిన బూత్ లెవల్ ఆఫీసర్లు మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించడానికి అనుమతించనున్నారు.పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్‌ను అనుమతించరు.

**వేలమంది పోలీసులతో బందోబస్తు**

పోలింగ్ బందోబస్తుకు వివిధ విభాగాలకు చెందిన 8వేలమంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆరువేల మంది పోలీసులతో పోలింగ్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. 1063మంది పోలీసు ట్రెయినీలు, 50 మంది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది, 12 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించారు.

**పోలింగ్ కేంద్రాల జియోట్యాగింగ్**

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జియోట్యాగింగ్ చేసి, 72 పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. నలుగురు జోనల్ అధికారులు, 9 మంది డీసీపీలు, 47 మంది ఏసీపీలను పర్యవేక్షణకు నియమించారు. 1114 లైసెన్సు తుపాకులను పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేశారు. రాచకొండ పరిధిలో 11.9 కోట్ల నగదు, 75 లక్షల విలువగల మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారు.

**రైల్వే పోలీసు ఫోర్స్ ఏర్పాట్లు**

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు సికింద్రాబాద్ రైల్వే పోలీసు ఫోర్స్ సన్నాహాలు చేసింది. ఎన్నికల సందర్భంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్‌లోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాట్లు చేసింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని నియంత్రించడానికి, ఎలాంటి భద్రతా ఉల్లంఘనలు జరగకుండా అప్రమత్తంగా ఉండటానికి అదనంగా 60 మంది సిబ్బందిని నియమించారు. ప్రయాణికులు ఆర్‌పిఎఫ్ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 139కి కాల్ చేయవచ్చని సికింద్రాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ అధికారి సరస్వత్ తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగుల HRAపై కీలక తీర్పునిచ్చిన సుప్రీం కోర్ట్

### మొదటి పేజీ తరువాయి

విరమణ పొందిన జమ్మూ అండ్ కాశ్మీర్ పోలీస్, 4వ బెటాలియన్‌లో ఇన్‌స్పెక్టర్ (టెలికాం)గా పనిచేసిన అప్పీలుదారుకు సంబంధించిన కేసు ఇది. అతను బకాయి ఉన్న ఇంటి అద్దె అలవెన్స్ (%ఎ=ూ%) రికవరీకి సంబంధించిన కమ్యూనికేషన్‌ను అందుకున్నాడు. అప్పీలుదారు ప్రభుత్వ వసతిని పొందుతూనే అదే సమయంలో హెచ్‌ఆర్‌ఏ డ్రా చేస్తున్నాడని ఫిర్యాదుపై రికవరీ నోటీసు జారీ చేయబడింది. అర్హత లేకుండా హెచ్‌ఆర్‌ఏగా డ్రా చేసినట్లు నిర్ధారించిన టాక్స్ అధికారులు రూ.3,96,814/- మొత్తాన్ని డిపాజిట్ చేయాలని నోటీసులిచ్చారు. సంబంధిత ఇల్లు తన ఆధీనంలో లేదని నిర్ధారించడంలో అప్పీలుదారు విఫలమవడంతో రికవరీ నోటీసు జారీ చేయబడింది. అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీమతి పూర్ణిమ భట్ వాదిస్తూ.. సంబంధిత ఇంటిని రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అయిన అప్పీలుదారు తండ్రికి కేటాయించారని, అప్పీలుదారు అప్పుడప్పుడు తన తండ్రితో ఇంటిని పంచుకునేవారని వాదించారు. 1992 రూల్స్‌లోని రూల్ 6(హెచ్)(%అజ%)ని ఆమె బెంచ్ దృష్టిని తీసుకెళ్లారు. రూల్ 6(%ష్ట)(అజ%) ప్రకారం ఒక కుటుంబంలో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వంలో అనేక మంది సభ్యులు పనిచేస్తున్నప్పుడు, వారు ప్రభుత్వం ఇచ్చే గృహాలలో కలిసి జీవిస్తున్నప్పుడు వారిలో ఒకరు మాత్రమే గృహ భత్యాన్ని పొందగలరని వెల్లడించారు. మరోవైపు రాష్ట్ర తరపు న్యాయవాది మిస్టర్ పార్థ్ అవస్తి వాదిస్తూ, అప్పీలుదారు తన తండ్రికి కేటాయించిన ఇంటి నివాసాన్ని ఆస్వాదిస్తున్నందున 6(%ష్ట)(అ) ఆ (అఅ%) నిబంధనలు ప్రస్తుత కేసుకు వర్తిస్తాయన్నారు. దీంతో అప్పీలుదారు వాదనలను తిరస్కరించిన ధర్మాసనం బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని వెల్లడించింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కూటమిలో కుమ్ములాటలు

కేంద్రంలో అప్రతిహతంగా కొనసాగుతున్న మోడీ నేతృత్వం లోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ముగింపు పలకాలన్న ప్రధాన లక్షంతో విపక్షాల సమైక్య 'ఇండియా' కూటమిలో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. సీట్ల సర్దుబాటు నుంచి ప్రచారాల వరకు ఎక్కడో ఒక చోట పొరపొచ్చాలు కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల కూటమి ఒప్పందానికి విరుద్ధంగా కొన్ని పార్టీలు తమ అభ్యర్థులను నేరుగా పోటీలోకి దింపాయి. ఇప్పటికీ పశ్చిమబెంగాల్, ఢిల్లీ, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాల్లో కూటమి ఐక్యత అంతగా కనిపించడం లేదు. జాతీయ స్థాయిలో తామంతా కూటమి లోనే కలిసికట్టుగా ఉన్నామని చెబుతున్నా ఆయా రాష్ట్రాల క్షేత్రస్థాయిలో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు వ్యవహరిస్తున్నాయి కేరళలోని కూటమి పార్టీల మధ్యనే తీవ్ర పోటీ ఏర్పడడం చర్చనీయాంశం అవుతోంది. కేరళలో సిపిఎం నేతృత్వం లోని లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) వామపక్ష ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉంది. అయితే ఇక్కడ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీయే. జాతీయ స్థాయిలో ఈ రెండు పార్టీలు మిత్రపక్షాలు అయినప్పటికీ కేరళలో మాత్రం పోటీపడుతున్నాయి. ముఖ్యంగా కేరళలోని వాయినాడ్ నియోజకవర్గంలో పోరు తీవ్ర స్థాయిలో ఉంది. వాయినాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) మద్దతుతో పోటీలో ఉండగా, ఎల్‌డిఎఫ్ తరపున సిపిఐ సీనియర్ నాయకురాలు అన్నేరాజా రంగంలో ఉన్నారు.గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా సిపిఐ తరఫున పిపి సునీల్ పోటీ చేశారు. బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కె. సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. రాహుల్‌కు వామపక్షాల నుంచే కాకుండా బిజెపి నుంచి కూడా పోటీ తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) అధినేత , ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ అవినీతి ఆరోపణలు చేస్తూ బహిరంగంగా విమర్శిస్తున్నారు.అవినీతి కేసులతో పినరయి విజయన్‌కు ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్నట్టు ఎలాంటి రుజువులు లేకపోయినా, ఉన్నట్టు అపోహలు సృష్టిస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) లేదా సిబిఐ పినరయిని అరెస్ట్ చేసి ఎందుకు విచారించడం లేదని ప్రశ్నిస్తున్నారు.తిరువనంతపురం విమానాశ్రయం ద్వారా స్మగ్లింగ్ అయిన బంగారం కేసులో పినరయి విజయన్‌కు సంబంధం ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారు. ఈ స్మగ్లింగ్ కేసు నిందితుల్లో కొందరితో పినరయి విజయన్ మాజీ ప్రైవేట్ సెక్రటరీ, సీనియర్ ఐఎఎస్ అధికారికి సన్నిహిత సంబంధం ఉన్నట్టు కేవలం అనుమానాలే ఉన్నాయి. వీటిని ఆసరా చేసుకుని పినరయిని కేసులో ఇరికించాలన్న ప్రయత్నాలు కూడా జరిగాయి. ఇదే విధంగా విజయన్‌పై వ్యతిరేకంగా యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) లోపాలను వెతుకుతోంది. దేశం మొత్తం మీద వామపక్ష పార్టీ నేతల్లో ఎవరి మీదా అవినీతి మచ్చలేదన్నది వాస్తవం. వామపక్షాలతో పోటీ పడడం యుడిఎఫ్‌కు అనివార్యమైనప్పటికీ, యుడిఎఫ్ మద్దతు ఇస్తున్న రాహుల్ పినరయిపై కేంద్ర దర్యాప్తు సంస్థలను అనవసరంగా ఉసిగొలుపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర దర్యాప్తు సంస్థలకి యుడిఎఫ్ అనుకూల వైఖరి ప్రదర్శిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి కాంగ్రెస్‌ను వామపక్షాలకు దూరం చేస్తోంది. ఇది కూటమిలో చీలికకు దారి తీయవచ్చన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ దర్యాప్తులో ఇడికి వ్యతిరేకంగా మొదటిసారి ఆందోళన సాగినప్పుడు కాంగ్రెస్ పార్టీయే ముందున్నప్పటికీ, తరువాత వెనక్కు తగ్గింది. ఇప్పుడు కేరళలో అదే పరిస్థితి కనిపిస్తోంది. సిపిఐ అభ్యర్థి అన్నేరాజాపై కూడా రాహుల్‌కు మద్దతు ఇస్తున్న పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తుండడం, సిపిఐకి ఏం చేయాలో పాలుపోవడం లేదు. కూటమి లక్షాలకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో కొన్ని చోట్ల కూటమిలోని పార్టీల పైనే వ్యతిరేక ప్రచారం సాగించడం కాంగ్రెస్ ద్వంద్వ రాజకీయ వైఖరిని చాటుతోంది. కేరళలో వటకర నియోజక వర్గ సిపిఎం అభ్యర్థిని కెకె శైలజకు మద్దతుగా ఇటీవల ప్రచారం సాగించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కాంగ్రెస్ వైఖరిని తూర్పార బట్టారుకెకె శైలజపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన ప్రచారం జరుగుతుండడం వెనుక కాంగ్రెస్ మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ప్రోత్సాహం ఉంటోందని సిపిఎం ఆరోపిస్తోంది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసింది. వాయినాడ్‌లో ఎల్‌డిఎఫ్ తరఫున పోటీలో ఉన్న సిపిఐ అభ్యర్థిని అన్నేరాజాపై కూడా వ్యతిరేక ప్రచారం సాగుతోంది. ఈ వైఖరిని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా కూడా ఆక్షేపించారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను అరెస్టు చేయాలని రాహుల్ డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. ఇండియా కూటమికి ఇంకా ప్రధాని అభ్యర్థి ఖరారు కాలేదు. ఈ నేపథ్యంలో రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ఇండియా కూటమి నిర్ణయించాలనుకుంటే దానికి వామపక్షాలు అంగీకారం తెల్పకపోవచ్చు.

# తెలంగాణను కాంగ్రెస్ కు ఏటీఎం లా మార్చిన అవినీతి ముఖ్యమంత్రి

**– కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షా**





వనపర్తి ప్రతినిధి, మే 11(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా వనపర్తి పాలిటెక్నిక్ గ్రౌండ్స్ లో జరిగిన విజయసంకల్ప సభలో ముఖ్యఅతిథిగా కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. కేంద్ర హోం%a% సహకార శాఖ మంత్రి మంత్రి అమిత్ షా మాట్లాడుతూ

అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరు నెలలైనా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు

ముఖ్యంగా డిసెంబర్ 9 న చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వ్యతిరేకమని, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచి 60 ఏళ్లు అధికారంలో ఉన్నా భారతరత్న ఇవ్వలేదని కానీ బిజెపి పార్టీ అంబేద్కర్ కి సముచిత గౌరవంతో భారతరత్న పురస్కారాన్ని అందజేసింది అని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్నాథ్ కోవింద్ ను రాష్ట్రపతిగా ఎంపిక చేశారని, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ క పాలనలో దళిత జాతికి కేవలం 41 వేల కోట్ల నిధులు కేటాయిస్తే నరేంద్ర మోడీ 185000/- కోట్లు కేటాయించారని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ పాలన సాగుతుందని తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు తెలంగాణను కాంగ్రెస్ కు ఏటీఎం లా మార్చిన అవినీతి ముఖ్యమంత్రి అభివృద్ధికై 820 కోట్లతో కల్వకుర్తి కొల్లాపూర్ జాతీయ రహదారి, 1100 కోట్లతో సోమశిల సిద్దేశ్వరం ఐకాన్ కేబుల్ వంతెన మరియు అచ్చంపేట నల్లమల ప్రాంతం పర్యాటక రంగ అభివృద్ధికై నరేంద్ర మోడీ బృహత్తర ప్రణాళికను మంజూరు చేయబోతున్నారని, భద్రాచలం, జోగులాంబ, వరంగల్ రామప్ప రుద్రేశ్వర దేవాలయం అభివృద్ధి, పర్యాటక రంగం అభివృద్ధికి కేంద్రం ప్రసాద్ స్కీం ద్వారా వందల కోట్ల నిధులు విడుదల, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా 2,15,000 మందికి ఐదు లక్షల నగదు రహిత వైద్య సదుపాయం,

33000 మంది మాతృమూర్తులకు ఉజ్వల యోజన ద్వారా ఉచిత సిలిండర్ పంపిణీ, రెండు లక్షల రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏడాదికి 6000 పెట్టుబడి సాయం అందుతుందని పేర్కొన్నారు. అనునిత్యం ఉగ్రదాడులతో అట్టుడికిన జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు తో ఉగ్రవాదులు టెర్రరిస్టులన అంతం,

త్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల గౌరవాన్ని పెంపొందిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి వస్తే ట్రిభూల్ తలాఖ్ మళ్ళీ తీసుకొస్తుందని హామీ ఇచ్చిందని, నిజాం నవాబు రజాకర్ల అన్యాయాలను ఎదిరించి సాధించిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడానికి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు ఓవైసీ కి భయపడుతున్నాయని బిజెపికి 12 సీట్లు గెలిపిస్తే తెలంగాణ విమోచన దినోత్సవం బీజేపీ ప్రతి ఏటా నిర్వహిస్తుందని, రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మార్చి వేశాడని, కాంగ్రెస్ పార్టీ దేశానికి సురక్షితం కాదని జి 20 లాంటి అంతర్జాతీయ సదస్సు నిర్వహించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచడం కాంగ్రెస్కు సాధ్యం కాదనీ కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో సాధ్యమవుతుందని, మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గెలవాలంటే నాగర్ కర్నూల్ లో భరత్ ప్రసాద్ ను భారీ మెజార్టీతో అదేవిధంగా తెలంగాణలో ప్రజలంతా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి 12 స్థానాలు గెలిపించాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలో పార్లమెంట్ సభ్యులు పి.రాములు ఎంపీ అభ్యర్థి పోతుగంటి పోతుగంటి భరత్ ప్రసాద్, ఓబిసి కమిషన్ జాతీయ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ భాష, పార్లమెంట్ ప్రబారి అశోక్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి, జక్కా రవినందరెడ్డి, ఏం.శ్రీనివాస్ రెడ్డి, బి.శ్రీశైలం, జ్యోతి, రమణ, చిత్తారి ప్రభాకర్, వనపర్తి గద్వాల నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, పెళ్లయిన సుధాకర్ రావు, పి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మల్కీజ్ గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**– చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరకై జోరుగా చివరి రోజు ప్రచారం**





యాచారం, మే 11(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గము శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారము యాచారం మండలములోని మల్కీజ్ గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా, శనివారం రోజు ఉదయము భువనగిరి అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా, అతన్ని గెలిపించాలని గ్రామంలో పెద్ద ఎత్తున నాయకులూ కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని గడప గడపకు తిరిగి, వాల్ పోస్టర్లు అతికించి గ్రామములోని గ్రామీణ ఉపాధి హామీ కూలీలను కలసి ఈనెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి తృధిక మెజారితో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలతో కలసి పనిలో పాల్గొని వారికీ అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అని, వచ్చే ఐదేళ్లలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధానంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని పేద ప్రజలకు కనీసము 100 రోజుల పనిదినాలు కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆగష్టు 2005 లో తీసుకువచ్చిందే నాటి యూపీఏ ప్రభుత్వం అని వారికీ తెలియజేశారు. పేద ప్రజల,రైతుల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కేంద్రము లో రేపు రాబోయేది ఇండియా కూటమి అని



రాహుల్ గాంధీ ప్రధాని అయితే మనకు అన్ని విధాలుగా మేలు జరుగుతుంధి అని హితవు చేసారు. తెలంగాణ రాష్ట్రములో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్మాత్మకంగా చేపట్టినటువంటి 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను అనగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం, 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు పేదప్రజలకు ఉచిత కరెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ధ్వారా 10 లక్షల ఉచిత కార్పొరేట్ ఉచిత వైద్యము, నిరుద్యోగులకు 30 వేల పారదర్శకమైన ఉద్యోగాల భర్తీలు, రైతు బంధు, వచ్చే 15 ఆగష్టులోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తారు అని ప్రజలకు చెబుతూ వాటివలన ప్రజలకు చేకూరే లబ్ధిని కూడా వివరించడం జరిగింది.బీజేపీ, బిఆర్ఎస్ మోసపూరిత పార్టీలని ఈ పార్టీలను ప్రజల నమ్మొద్దని సూచించారు. కేంద్రములో బీజేపీ మళ్లి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్స్ రద్దు చేస్తారని తెలియజేశారు. అదేవిధంగా ఇదే తరహాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ యువన్యాయం, నారి న్యాయం, రైతు న్యాయం, శ్రామిక న్యాయం, సామజిక న్యాయం పేరుతో పాంచ్ న్యాయ్ పేరుతో అందరికి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే ఎన్నికల హామీలను కూడా ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యపడుతున్నది మేలు జరుగుతుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సారధ్యంలో ఎంపీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మల్లేష్, తాజా మాజీ సర్పంచ్ తనయుడు చీర శేఖర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొత్తపల్లి జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి వరికుప్పల అజయ్, యూత్ అధ్యక్షుడు బోడ ప్రశాంత్, నాయకులు యాదయ్య, సాయిబాబు, రవి, ఎల్లయ్య, శ్రీను, జంగయ్య, చీర మహేష్, జంగయ్య, మల్లయ్య, నారాయణ, నందీశ్వర్, కొండల్, రవి, మహేష్, శ్రీశైలం, రమేష్, విక్రమ్, వంశీ, మిట్టు, ప్రశాంత్, వెంకటేష్, కోటి, అజయ్, బోడ రవి తదితర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరు, నియంతకు మరోసారి బుద్ధి చెబుదాం

**– వనపర్తి నియోజకవర్గంలో మల్లు రవికి 50వేల ఓట్ల మెజార్టీ ఇస్తాం**
**– రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసి కాంగ్రెస్ రుణం తీర్చుకుందాం**
**– పెబ్బేరులో ఉప ముఖ్యమంత్రి కార్నర్ మీటింగ్ లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మే 11(తీన్మార్ న్యూస్): గత ఏడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తిలో విచ్చలవిడిగా అవినీతి, కబ్జా కోరు నియంత పాలనను సాగించిన ఓ వ్యక్తిని వనపర్తి నియోజకవర్గ ఓటర్లు ఇంటికి పంపి, కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపారని ఈ ఎన్నికల్లో కూడా మరోసారి నియంత కబ్జా కోరుకు ఓటుతో బుద్ధి చెప్పాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లు రవి కి మద్ధతుగా ప్రచారం నిర్వహించి, హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ ప్రజలు 25400 ఓట్ల మెజార్టీతో తనను గెలిపించారని ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూతులో 3 నుంచి 400 మెజార్టీ ఇచ్చి నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీని ఇద్దామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తనయుడు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ , సోనియా గాంధీ రుణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చిందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఆయన మంత్రి వర్గంలో మల్లు రవి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపడతారని , అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులతో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందని నియోజకవర్గ ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, అభ్యర్థి మల్లు రవి, డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం.. విచారణ ముమ్మరం

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో మూడు పిల్లర్ల కుంగుబాటు, నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం ఆరోపణలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ కొనసాగుతోంది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ సారథ్యంలో ఎంక్వైరీ కమిషన్ దర్యాప్తు వేగవంతం చేసింది. ఇటీవలే బృందం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించింది. బ్యారేజీలను పరిశీలించి సాంకేతిక అంశాలనూ సేకరించింది. ఎన్‌డీఎస్‌ఏ మధ్యంతర నివేదికతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలో తెలుసుకున్న అంశాలు, ప్రజాభిప్రాయ సేకరణలో తమ దృష్టికి వచ్చిన విషయాలు, కాగ్, విజిలెన్స్, సాండ్ రిపోర్టులపై పీసీ ఘోష్ వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. బీఆర్కే భవన్‌లో ఇరిగేషన్ అధికారులు, ఈఎన్సీలు నాగేందర్, అనిల్ కుమార్‌లతో భేటీ అయ్యారు. దర్యాప్తును ముమ్మరం చేసి జూన్ 30వ తేదీలోగా రిపోర్టును ప్రభుత్వానికి అందించాలని కమిషన్ భావిస్తున్నది. పీసీ ఘోష్ కమిషన్ విజ్ఞప్తి మేరకు ఎన్‌డీఎస్‌ఏ మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి అందించింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కూడా పిల్లర్ల కుంగుబాటుకు కారణం అని ఆ నివేదికలో ఎన్‌డీఎస్‌ఏ పేర్కొన్నట్టు తెలిసింది. 2019 జూన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటు లోకి వచ్చిందని, నవంబర్‌లోనే బ్యారేజీలో పలు లోపాలు బయటపడ్డాయని పొందుపరించింది. ఏడవ బ్లాకులో 19 నుంచి 22 వరకు కుంగిన పిల్లర్లను మరమ్మతు చేసినా పూర్తి స్థాయిలో గ్యారెంటీ ఇవ్వలేమనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచినట్టు సమాచారం. మిగిలిన పిల్లర్లకు సంబంధించి మరింత అధ్యయనం చేయాలని నివేదికలో సూచించింది. తాత్కాలి క మరమ్మతులు చేయాలనే ప్రస్తావననూ ఎన్‌డీఎస్‌ఏ తెచ్చినట్టు తెలిసింది. ఈ అంశంపై పీసీ ఘోష్ కమిషన్ సీరియస్‌గా చర్చిస్తున్నట్టు సమాచారం. పీసీ ఘోష్ కమిషన్ కూడా వరుస సమావేశాలు నిర్వహించ నుంది. ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, సాండ్ రిపోర్టులపై కూలంకషంగా చర్చించ నుంది. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత వివరాలన్నీ క్రోడీకరించి ఎవరికి నోటీసులు ఇవ్వాలనే అంశాన్ని కమిషన్ పరిశీలించ నుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందన్న ఆరోపణ లు రావడంతో దానిపైనా కమిషన్ ఎంక్వైరీ చేయనుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు టెండర్ మొదలై 2019 జూన్ పూర్తయ్యే నాటికి జరిగిన పరిణామాలను పరిశీలించి అవసరమైన వారిని పిలిచి పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది.

# ఓటును అమ్ముకోకు బానిసగా మారబోకు

**- బిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు విలువ పై అవేర్నెస్ ప్రోగ్రాం**

**- బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్**



శాయంపేట, మే 11 (తీన్మార్ న్యూస్): ఓటును అమ్ముకోకు బానిసగా మారబోకు అను కరపత్రంతో బహుజన సంక్షేమ సంఘం బిఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్తమాన గేయ రచయిత మొగ్గం సుమన్ ఆధ్వర్యంలో ఓటు విలువ గురించి పత్తిపాక గ్రామంలో ఓటు అవేర్నెస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు. అంబేద్కర్ గారు రాజ్యాంగంలో 326 ఆర్టికల్ ద్వారా సమాజంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలు అందరికీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సమానంగా ఓటు హక్కు కల్పించారని అన్నారు. డబ్బు మద్యం బిర్యానీ పొట్లాలకు ఓటును అమ్ముకోకూడదని, ఈ సందర్భంగా తెలియజేశారు. నీ ఓటును నువ్వు నిజాయితీగా వేసుకొని రాజువు అవుతావో.. ఓటును అమ్ముకొని బానిసగా మిగిలిపోతావో.. తేల్చుకోవాలని ప్రజల ఉద్దేశించి అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు ఓటును అమ్ముకోకుండా భావితరాల భవిష్యత్తు కోసం రాజ్యాంగ స్ఫూర్తితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగాన్ని మర్చిపోకుండా ఒక నికార్సైన వ్యక్తికి నిస్వార్థంగా, డబ్బు మద్యం లాంటివి ఆశించకుండా ఓటు వేయాలని ఈ ఓటు స్ఫూర్తిని పదిమందికి తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకుందాం

**- వంద శాతం ఓటింగ్ కోసం కృషి చేద్దాం**

**- ప్రొఫెసర్ జయశంకర్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు తిరుమలేష్**



ఆత్మకూర్, మే 11(తీన్మార్ న్యూస్): ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన మన హక్కు, మన ఆయుధం.మన ఓటు మన అభివృద్ధి అనే నినాదంతో ప్రతి ఒక్కరు తమ ఓటును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలి. ఓటు హక్కును అందరం విధిగా వినియోగించుకుందాం అని వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన ప్రొఫెసర్ జయశంకర్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు, ప్రముఖ కవి, రచయిత, సామాజిక సేవకులు తెలుగు తిరుమలేష్ అన్నారు. ఓటరే ప్రజాస్వామ్యం బలమైన ఆయుధం, బాధ్యత గల పౌరునిగా ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని, ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచాలని రెడ్‌క్రాస్ జిల్లా సభ్యులు తెలుగు తిరుమలేష్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలకు శక్తివంతమైన హక్కు ఇవ్వబడింది. ఓటర్ చైతన్యం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలి. ఐదేళ్లకొకమారు వచ్చే ఎన్నికలు ఎంతో ప్రాధాన్యత కలవని, ఓటు విలువ అందరు తెలుసుకోవాలని, ఓటును మద్యానికో, డబ్బుకో మరో దానికో అమ్ముకోకూడదని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రజుల ఓటు హక్కు వినియోగంలో నిర్లిప్త కలిగి ఉంటున్నారని, ఇటువంటి ధోరణి అసలైన ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తుందని వారు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. మే 13న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నిక లలో 100 శాతం ఓటింగ్ నమోదుకు ప్రతి ఒక్కరు కృ షి చేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపైన ఉందని వారు అన్నారు.

# 12 గుర్తింపు కార్డులలో ఒకదానిని చూపెట్టి ఓటు వేయవచ్చు

**ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారినిహో ఇలా త్రిపాఠి**



ములుగు, మే 11 (తీన్మార్ న్యూస్): ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారినిహో ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు ఏప్రిల్, 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఆ ప్రకటనలో తెలిపారు.

# బిజెపి భారీగా తరలి వెళ్ళిన అల్వాల గ్రామ ప్రజలు





**- భారత్ రక్షణకై భా.జ.పా బీజేపీ ముఖ్య కార్యదర్శి రాములు విరాట్ యాదవ్**

వనపర్తి ప్రతినిధి, మే 11(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కొరకు మధతుకై వనపర్తి పాలిటెక్నిక్ గ్రౌండ్ లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యం లో జరిగిన విజయసంకల్ప సభ కై పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామం నుండి బూత్ అధ్యక్షుడు రాములు విరాట్ యాదవ్ ఆధ్వర్యం లో బారి ఎత్తున ప్రజలు బయలుదేరారు. ఈ క్రమం లో రాములు యాదవ్ మాట్లాడుతూ భారత్ పై ఇంకో దేశం కన్ను పడకుండా సురక్షితంగా ఉండాలంటే ప్రధాన మంత్రి స్థానం లో మళ్ళీ నరేంద్ర మోది రావాలని, మనం వేసే ఓటు అభ్యర్థి కి కాదు మన భవిష్యత్తు కు చెందుతుంది అని అయ్యన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఉప అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, కృష్ణ, నక్క సతీష్ యాదవ్, పురుషోత్తం, సుదర్శన్ రెడ్డి, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అచ్చంపేట నియోజకవర్గ యాదవ ఆత్మీయ మహా సమ్మేళనం

**- యాదవుల అభివృద్ధికి పాటుపడత ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ**

**- ప్రతి గ్రామం లో యాదవ కులదైవం శ్రీ కృష్ణుడి గుడి డెవలప్మెంట్ కి కృషిచేస్తా**

**- రాజకీయ పదవులలో యాదవులకు ప్రాముఖ్యత కల్పిస్తా**

**- కులగణన లో యాదవులకు న్యాయం జరిగేలా చూస్తా**





అచ్చంపేట ప్రతినిధి, మే 11(తీన్మార్ న్యూస్): అచ్చంపేట నియోజకవర్గం లోని యాదవ ఆత్మీయ మహా సమ్మేళనం సందర్భంగా అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశి కృష్ణ అద్వర్యంలో యాదవుల అభివృద్ధికై పలు వాక్దానాలు ఇచ్చారు. నియోజకవర్గంలో యాదవులు అత్యధిక మెజారిటీ కలిగివున్నా వారు రాజకీయ అభివృద్ధికి నోచుకోలేదని కొనియాడారు. యావులను తాను గుండెల్లో పెట్టుకుంటానని తెలియచేసారు. అదేవిదంగా యాదవుల కు కోటిరూపాయలతో యాదవ భవనం నిర్మిస్తానాని తెలియచేసారు. ఎమ్మెల్యే గ గెలిచినా తరువాత యాదవులకు ముఖ్య పదవులు ఇచ్చానని అదేవిదంగా భవిషత్తులో రాజకీయంగా యాదవులకు తోడుంటానని తెలియచేసారు. ప్రతి గ్రామం లో యాదవుల కులదైవం శ్రీ కృష్ణుడి దేవాలయాలు కట్టుకోవడానికి తనవంతు కృషి చేస్తానని తెలియ చేసారు. అదేవిదంగా ఈ సందర్బంగా అచ్చంపేట లోని చాలామంది యాదవులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్య క్రమనికి ముఖ్య అతిధిగా అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, కాశన్న యాదవ్, ఉమ్మడి జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు, లాలూ యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గుండాల చెంద్రమోహన్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ పోతుల యాదయ్య యాదవ్, బల్మోర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు, వైస్ ఎంపీపీ నూనె నారాయణ, అల్లా రాజు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, లింగాల మండల యాదవ సంఘం అధ్యక్షులు తిరుపతయ్య యాదవ్, వంగూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ను గెలిపించాలి

**- కాంగ్రెస్ శ్రేణుల పిలుపు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 11(తీన్మార్ న్యూస్): భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ను అత్యధిక మెజారిటీతో గిలిపించాలని యాదాద్రి జిల్లాయూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు శనివారం నాడు తుర్కపల్లి టౌన్ లో1వ ,2వ ,3వ,4వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ముమ్మర ప్రచారం నిర్వహించారు. సందర్భంగా పసుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తెవడంతో పాటు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే తెలంగాణా ప్రజలకిచ్చిన హామి మేరకు ఆరు గ్యారంటిల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని, అన్నారు 2 లక్షల రూపాయల రుణ మాఫీని కూడా పద్రాగస్టులోపు మాఫీ చేస్తామని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందుకే రాహుల్ గాంధీ నీ ప్రధాన మంత్రిని చేయడం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైకునిగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు నాయకులు కోట జాన్సన్, పసుల కనుకరాజు ఇటుకల చింటూ, కోట ప్రేము కుమార్, బండారి నర్సింలు, అరిగే శేఖర్, ఎస్.కె షకిల్, కోట జగదీష్, కోట అబ్బి, వంశి, నాన్ని, చరణ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ





వెంకటాపూర్, మే 11 (తీన్మార్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క), కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,ఆదేశాల మేరకు, ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల చక్రవర్తి పల్లె గ్రామంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు సాగర్, సహాయక కార్యదర్శి తోట సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్యాం కుమార్, గ్రామ కమిటీ కార్యకర్తలు, సాంబయ్య, రాజయ్య,సర్వేశం, రమేష్ లు, రాజు, రవి, పైడి, జనార్ధన్, రాజ కొమురయ్య,సమ్మయ్య, భాస్కర్, కుమారస్వామి, చందర్, లింగయ్య, దేవేందర్, మహేష్, ప్రసాద్, లతో పాటు పలువురు నాయకులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ & ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించండి



గరిడేపల్లి, మే 11(తీన్మార్ న్యూస్): నల్గొండ పార్లమెంట్ సభ్యులు గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి యువకుడు, విద్యావంతుడు అని, ఆయనను అత్యధిక మెజారిటీ తో గెలిపించి దేశంలో ఇండియా కూటమి అధికారం లోకి రావటానికి బాటలు వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కటికం రమేష్ లు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల చివరి రోజు మండలం లోని పొనుగోడు గ్రామం లో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, కార్యకర్తల తో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఇంటింటికి ప్రచారం చేసి హస్తం గుర్తుపై ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిందని, త్వరలో రైతులకు రుణమాఫీ, మహిళలకు ప్రతీ నెల రూ.2500 నగదు అందిస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. మతోన్మాద బీజేపీ తో దేశానికి ప్రమాదకరమని, రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. రేపు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి రఘు వీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికం లక్ష్మి నారాయణ, మేళ్లచెర్వు వెంకటరమణ ఎంపీటీసీ, నేలపట్ల వెంకటేశ్వర్లు, బత్తిని రాంబాబు, మీడిసిన మెట్ల భద్రయ్య, రాంబాబు, అప్పయ్య, వనపర్తి గురవయ్య, సైదులు, కటికం గోపయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా కనకయ్య, గ్రామ సిపిఐ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, సిపిఎం నాయకులు మండవ సైదులు, వెంకటప్పయ్య, నందిపాటి మట్టయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చివరి రోజు రాజపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ జోరుగా ప్రచారం



రాజాపేట, మే 11(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలంలో శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో బిఆర్ఎస్ పార్టీ జోరుగా నిర్వహించారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో కార్యకర్తలు అభిమానులు నాయకులు ప్రచారం చేశారు. సొంత గ్రామమైన జాలలో గొల్లపల్లి రాంరెడ్డి ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీకి అధిక ఓట్లు రానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. బేగంపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

**- శాంతియుత వాతవారణం లో ఎన్నికల నిర్వహణ**

**- 2247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు**

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




జగిత్యాల: అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామని, శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 2247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 97 రూట్ మొబైల్స్, 20 క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్టీ) /స్ట్రయికింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/ , కేంద్ర బలగాలు, ఛత్తీస్గఢ్ హోమ్ గార్డ్స్ -800 మంది, సిఐడి పోలీస్- అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కూడా ఉపయోగిస్తామని అన్నారు.జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 927, సాధారణ పోలింగ్ స్టేషన్లు 807, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 120 జిల్లా వ్యాప్తంగా 8,19,838 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 3,92,257 మంది, మహిళ లు 4,27,546 మంది, ట్రాన్స్ జెండర్స్ 35 మంది ఉన్నారని అన్నారు. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న నగదు 2,21 ,53,310 రూపాయలు తోపాటు లిక్కర్ లీటర్ల లో 2769 సుమారుగా అంచనా విలువ 14,43,015 రూపాయలు, ఇతర సామాగ్రి సుమారుగా అంచన విలువ 67,45,011 రూపాయలు, గోల్డ్ 1.506 కీజీల సుమారుగా అంచన విలువ 90,00,000 రూపాయలు, గంజాయి 15.81కీలోల సుమారుగా అంచన విలువ 3,95,000 రూపాయలు. సీజ్ చేసిన నగదు, లిక్కర్, గంజా గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ 3,97,36 ,336 రూపాయలు ఉంటుదని తెలిపారు..జిల్లాలో ఇప్పటి వరకు 612 వ్యక్తలను బైండోవర్ చేసినట్లు ఎస్పీ తెలిపారు..గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను మరియు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేసినట్లు, అలాగే రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. 246 ఎన్బీడ్ల్యు ఎగ్జిక్యూట్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా ఉన్నామన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘించిన 06 కేసుల నమోదు కావడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న మొత్తం 45 ఆయుధాలను డిపాజిట్ కాబడినవి తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్ట్హౌస్లు, హోటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# మాలల మద్దతు దానం నాగేందర్ కే



సికింద్రాబాద్..: రాష్ట్రంలో మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి స్వార్ధ రాజకీయాలు చేసే సికింద్రాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి ఓటమే ధ్యేయంగా మాలల పంతం, కిషన్ రెడ్డి అంతం అనే నినాదంతో ప్రజలలోకి వెళతామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్. వర్కింగ్ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ) లు స్పష్టం చేశారు.. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ను మాల సంఘాల జేఏసీ నాయకులు కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. అనంతరం సికింద్రాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెరుకు రామచందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటులో కాంగ్రెస్ తరఫున పోటీలో ఉన్న దానం నాగేందర్ కు మాల సంఘాలన్ని మద్దతు తెలిపి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ వ్యాప్తంగా దళితులుపైన, క్రైస్తవులపైన, ఆదివాసీలపైన జరిగిన అనేక దాడులను ఖండించారు. దేశంలోని ప్రజలందరికీ రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధంతో బీజేపీ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపు నిచ్చారు. మోదీ హయాంలో ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించి అంబానీ, ఆదానిలకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాలు ఇవ్వలేదు, విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చింది, విద్యార్థులు, యువకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని వివరించారు.

# అదిలాబాద్ లో గ్రూపుల గోల...

అదిలాబాద్: గ్రూపుల గోల పార్టీలకు గుదిబండగా మారుతోంది. జోరుగా ప్రచారం చేయాల్సిన సమయంలో నేతల మధ్య ఆధిపత్య పోరు అగ్గి రాజేస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాల్లోని మూడు ప్రధాన పార్టీల్లోని అభ్యర్థుల మధ్య ఈగోలు, మనస్థర్థలు ఆయా పార్టీల్లో ఇంటిపోరుకు దారి తీస్తున్నాయి. ప్రచారం దాదాపు చివరకు చేరుకుంటున్న నేపథ్యంలో గ్రూపుల వల్ల తమ గెలుపునకు ఎక్కడ గండి పడుతుందోనని అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో కమలం, హస్తం, కారు పార్టీల్లో తలనొప్పిగా మారిన కోల్డ్వార్పై దిశ కథనం.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోకి వెళ్తుండగా, మిగిలిన ఏడు అసెంబ్లీ స్థానాలు ఆదిలాబాద్ పరిధిలోకి వస్తాయి.ఆదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ చేరికలతో జోరు మీద కనిపిస్తుంటే అదే చేరికలు ఆ పార్టీకి కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. ఇన్చార్జీ మంత్రి సీతక్క ఎంత ప్రయత్నించినా.. పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా, ఎమ్మెల్యేలుగా ఉన్న వారు పలువురు అధికారంలో పోగానే కాంగ్రెస్ పార్టీ బాట పట్టారు. అందులో మాజీ మంత్రి ఇంద్రకరణ్రెడ్డి, విఠల్రెడ్డి, కోనప్ప, రాథోడ్ బాపూరావుతో సహా ఆ పార్టీలో చేరారు. అంతకు ముందే రేఖానాయక్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఉన్న పాత నేతలకు, కొత్తగా చేరిన నేతలకు మధ్య పొసగడం లేదు. ఈ వర్గపోరుకు చెక్ పెట్టేందుకు స్వయంగా సీతక్క రంగంలోకి దిగారు. అయినా ఆమె ప్రయత్నాలు ఫలించడం లేదు.ఆదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఓ ఎమ్మెల్యే అభ్యర్థికి అత్యంత దగ్గరగా ఉంటూ అన్నీ తానై నడిపిస్తున్నారు. అది మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలకు గిట్టడం లేదు. రెండు రోజుల కిందట జరిగిన సభలో సైతం ముగ్గురు ఎమ్మెల్యేలు ఎడమోహం, పెడమోహంగానే ఉన్నారు. సభలో సమన్వయం లోపించింది. అభ్యర్థి మాట్లాడకుండానే అమిత్షా ప్రసంగం ముగించడం సభా నిర్వహణాలోపం కనిపించింది. ఈ వ్యవహారం అంతటిని, ఆ ఎమ్మెల్యే తీరును సైతం మిగతా ఎమ్మెల్యేలు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే కాదు గతంలో ఆ ఎమ్మెల్యే తీరుపై బాహాటంగానే బీజేఎల్పీ నేత అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు సైతం ఉన్నాయి. ఆదిలాబాద్ ఎమ్మెల్యేను పార్లమెంట్ ఇన్చార్జీగా తొలగించినా, ఆయన ఆ పదవిలోనే ఉన్నట్లు, ఆ ఎమ్మెల్యే పెత్తనం కొనసాగడం మిగతా వారికి గిట్టడం లేదు. ఇలా నలుగురు ఎమ్మెల్యేల మధ్య సమన్వయలోపం అభ్యర్థి ప్రచారంపై ప్రభావం చూపుతోంది. ఇక బీఆర్ఎస్ పార్టీలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఒక మాజీ ఎమ్మెల్యేనే ఆర్థిక లావాదేవీలు, ప్రచార బాధ్యతలు అప్పగించడం మిగతా వారికి గిట్టడం లేదు. ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వారికి బాధ్యతలు తక్కువగా అప్పగించి పూర్తి స్థాయిలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీనే నమ్మడం పట్ల మిగతా నేతలు నారాజ్గా ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో ఎన్నికల ఫీవర్ -27న మూడు జిల్లాల్లో పోలింగ్ !

వరంగల్: వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు గురువారంతో ముగిసింది. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి డిసెంబర్ 9న రాజీనామా చేయగా.. ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. 2021 మార్చిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికవగా.. 2027, మార్చి వరకూ పదవీకాలం ఉంది. ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయినప్పటి నుంచి ఆరు నెలల్లోగా ఉప ఎన్నిక నిర్వహించాలన్న నిబంధన మేరకు ఈసీ షెడ్యూల్ ప్రకటించింది. ఈ 27న ఉప ఎన్నికకు పోలింగ్ నిర్వహించనుంది. వరంగల్- ఖమ్మ- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన ఆ స్థానంలో వస్తున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి తీరాలని తీన్మార్ మల్లన్న గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సాధారణ రాజకీయ నేతలతో పోలిస్తే ఆయనది భిన్నమైన శైలి. నామినేషన్ వేయగానే తనతో పాటు తన కుటుంబానికి ఉన్న ఆస్తులన్నింటినీ ప్రభుత్వానికి రాసిచ్చేశారు. తీన్మార్ మల్లన్న పబ్లిసిటీ స్టంట్ చేశారని అనుకున్నారు. కానీ ఆయన పత్రాలు రిజిస్టర్ కూడా చేసేశారు. పనితీరు ఆధారంగా తనపై తానే రీకాల్ సిస్టమ్ కూడా పెట్టుకుంటానని చెబుతున్నారు. కేసీయార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యూట్యూబ్ ఛానల్లో చేసిన వీడియోలతో తీన్మార్ మల్లన్న పాపులర్ అయ్యారు. క్యూ న్యూస్ పేరుతో ఉన్న ఆయన చానల్ కు యువతలో మంచి క్రేజ్ ఉంది. ఓ టీవీ చానల్లో 'తీన్మార్ మల్లన్న' కార్యక్రమంతో చింతపండు నవీన్ కుమార్ కు తీన్మార్ మల్లన్న అన్న పేరు స్థిరపడి పోయింది.దాన్ని ఆయన క్రమబద్ధంగా ఉపయోగించుకుంటూ వస్తున్నా రు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన రాకేష్ రెడ్డికి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చాన్సిచ్చారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో బీజేపీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ బీజేపీలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు. బీజేపీలో వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించిన రాకేష్ రెడ్డి టికెట్ కేటాయించకపోవడంతో 2023, నవంబర్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. యువతలో, విద్యావంతులలో మంచి పట్టున్న రాకేష్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, ఫాలోయింగ్ ఉండటంతో కేసీఆర్ అభ్యర్థిగా చాన్సిచ్చా రు. నల్గొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిని బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేరును ఖరారు చేసింది. గత ఎన్నికల్లోనూ ఆయన పట్టభద్రుల స్థానం నుంచి పోటీ చేసి ఓటమి చవి చూశారు. కాసం వెంకటేశ్వర్లు, ప్రకాశ్రెడ్డి కూడా టిక్కెట్ కోసం ప్రయత్నించారు. సాధారణంగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నిక అంటే.. రాజకీయ పార్టీలు ముందుగా తమ శక్తి మేర సానుభూతి పరుల్ని ఓటర్లుగా చేర్పిస్తాయి. ఈ సారి అలాంటి కసరత్తు ఏ పార్టీ చేయలేదు. అందుకే ఎవరు గెలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మూడేళ్ల కిందట జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు లేకపోయినప్పటికీ తీన్మార్ మల్లన్న రెండో స్థానంలో నిలిచారు.

# ఈ సారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమక్రసి ఉండదు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.



హైదరాబాద్: జర్నలిస్ట్ లకు వెల్ఫేర్,ఇళ్ల స్థలాలు,సెక్యూరిటీ కల్పించే బాధ్యత మా ప్రభుత్వం ది. పార్లమెంట్ వ్యవస్థను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. . స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పార్లమెంట్ లో ఎక్కువ మంది ఎంపీ లని సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వం.బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరు. బనానా రిపబ్లిక్. మరొక సారి మోడీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా,నార్త్ కొరియా లాగా దేశం తయారు అవుతుంది. ఈడీ , సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేస్ లు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారు. మరొక సారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమక్రసి ఉండదని అన్నారు. మోడీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు. మోడీ ప్రభుత్వం ఎంఎస్పీ కి చట్ట బద్దత కల్పిస్తామని చెప్పారు ఇప్పటి వరకు ఇవ్వలేదు. తెలంగాణ లో కేంద్ర ప్రభుత్వ స్కీం కింద ఒక్క ఇల్లు కూడాకట్టలేదని అన్నారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదు. ప్రధాన మంత్రి గా మోడీ దిగజారి మాట్లాడుతున్నారు. దేశాన్ని ఎలా విభజించాలనీ బీజేపీ ఆలోచన చేస్తుంది. బీజేపీ తెలంగాణ లో ఓటు అడిగే నైతిక హక్కు లేదు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు సున్నా సీట్లు వస్తాయి. బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుంది. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రయివేట్ దళారిలకు అమ్మింది. ఇరిగేషన్ ను సర్వ నాశనం చేసింది కెసీఆర్.కాళేశ్వరం విషయం లో జరిగిన తప్పులకు కెసీఆర్ జనాలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

# కేసులు బలవంతంగా పెట్టిస్తున్నారు

బెంగళూరు, మే 12: కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులో కొత్త ట్విస్ట్ తెరపైకి వచ్చింది. ప్రజ్వల్ రేవణ్ణపై ఫిర్యాదు చేసిన మహిళల్లో ఒకరు.. తనను కొందరు వ్యక్తులు బలవంతంగా ఫిర్యాదు చేయమని చెప్పారని చెప్పినట్లు జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. వారి బెదిరింపుల కారణంగానే తాను పోలీసులకు ప్రజ్వల్ రేవణ్ణపై తప్పుడు ఫిర్యాదు చేసినట్లు సదరు మహిళ తెలిపిందని ఔఅచి వెల్లడించింది.దీనిపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ రాష్ట్ర ప్రెసిడెంట్ హెచ్ డీ కుమారస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా ప్రకటనలు చేయకపోతే.. వారిపై వ్యభిచారం కేసులు పెడతామని సిట్ అధికారులు బాధితులను బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏకంగా బాధితుల ఇంటికి వెళ్లి.. తప్పు వ్యభిచారం కే?లు పెడతామని బెదిరించడం వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు.తాను ప్రజ్వల్ రేవణ్ణను సమర్థించడం లేదని చెబుతూనే.. ఈ కేసును ప్రపంచంలోనే అతిపెద్ద లైంగిక వేధింపుల కేసుగా చెప్పిన రెవెన్యూ మంత్రి కృష్ణ బైరి గౌడపై ప్రశ్నల వర్షం కురిపించారు. కిడ్నాపైన మహిళలను కాపాడి ఎక్కడ దాచారు ? ఎందుకు కోర్టులో ప్రవేశ పెట్టడం లేదు? ఈ వీడియోలను వైరల్ చేయడాన్ని సమర్థిస్తున్నారా ? అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ చట్టాని గౌరవించాలని, దోషులకు కచ్చితంగా శిక్షపడాలని తెలిపారు. మరోవైపు సిట్ చేస్తున్న దర్యాప్తును కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర సమర్థించారు. జేడీఎస్ చేస్తున్న అన్ని ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంకు లేదన్నారు. సిట్ దర్యాప్తుపై అనుమానాలుంటే.. ఫిర్యాదు చేయవచ్చని అన్ని వివరాలు తెలుస్తాయని చెప్పారు. వీడియోల ద్వారా బాధితుల్ని ఎవరైనా బ్లాక్ మెయిల్ చేస్తే.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మూడుగా చీలిన ఖమ్మం టీడీపీ

ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు టీడీపీ బలంగా ఉండేది. కొద్ది నెలల క్రితం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయలేదు. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ తెలంగాణ నుంచి అభ్యర్థులను నిలబెట్టలేదు. అయితే ఖమ్మం జిల్లాలో టీడీపీని అభిమానించేవాళ్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వాళ్లంతా కాంగ్రెస్కు ఓటేశారు. అయితే ఈసారి టీడీపీ మద్దతుదారుల ఓట్లు ఏ పార్టీకి అనేది రాజకీయ చర్చకు దారితీస్తోంది. పార్లమెంటు ఎన్నికల వేళ ఖమ్మం జిల్లాలో టీడీపీ మూడు వర్గాలుగా విడిపోయింది. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు ఇచ్చాం కదా?ఈసారి కూడా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డికి ఓటు వేద్దామని ఓ వర్గం వాదిస్తోంది. కాస్ట్ ఈక్వేషన్స్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వాలని మరో వర్గం పట్టు పడుతోంది. ఇక ఏపీలో బీజేపీతో పొత్తు ఉంది కాబట్టి ఆ పార్టీ అభ్యర్థి వినోద్ రావుకు ఓటు వేయాలని మరికొందరు సూచిస్తున్నారు. ఇలా ఖమ్మం టీడీపీ మూడు పాయలుగా చీలిపోయింది.ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలంటూ మూడు పార్టీల అభ్యర్థులు టీడీపీ ఆఫీసు గడప తొక్కారు. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు ఒక వర్గం ప్రకటించడమే కాకుండా?కాషాయ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఇక తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో సమావేశం అయి..కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు మరో వర్గం ప్రకటించింది. కాంగ్రెస్కు మద్దతు ఇచ్చినందుకు టీడీపీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు పొంగులేటి.ఖమ్మం గుమ్మంలో టీడీపీ మద్దతు దారులు మూడు దారుల్లో పయనిస్తున్నారు. పార్టీ మూడు పాయలుగా చీలిపోయింది.మరో వైపు ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని టీటీడీపీ నిర్ణయించింది. ఇందులో భాగంగా, టీటీడీపీ నేతలతో బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చర్చలు జరిపారు.మంగళవారం బీజేపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్, సీనియర్ నేతలు సాయిబాబా, కాట్రగడ్డ ప్రసూన, శ్రీపతి సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి భేషజాలు పెట్టుకోకుండా ప్రతీ టీడీపీ కార్యకర్త ఈసారి బీజేపీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని చింతల రామచంద్ర రెడ్డి కోరారు. మన ఓటు ఇతర పార్టీలకు వేస్తే ఉభయులకు నష్టం చేకూరుతుందని, ఏపీలో చంద్రబాబు సీఎం కావాలని ఆయన ఆకాంక్షించారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్రెడ్డి)కి టీడీపీ మద్దతు ఇవ్వడం శుభపరిణామం అన్నారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ హైదరాబాద్కు రానున్నారని, ఆరోజు బహిరంగసభకు తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున రావాలని ఆయన కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి జి. కిషన్రెడ్డి గెలుపునకు టీడీపీ కృషి చేస్తుందని పొలిట్ బ్యూరో సభ్యుడు ఎం. అరవింద్కుమార్ గౌడ్ తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలంగాణలో బీజేపీతో టీడీపీ ఈ ఎన్నికల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులకు టీడీపీ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సోమవారం దోమలగూడలోని టీడీపీ నగర కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి జి. కిషన్రెడ్డికి మద్దతుగా టీడీపీ నగరఅధ్యక్షుడు పి. సాయిబాబా అధ్యక్షతన సమావేశం జరిగింది.

# అత్యంత ప్రజాదరణ గల రైలుగా వందేభారత్

## 103 గా ఓఆర్ రేషియో



హైదరాబాద్: అన్ని వర్గాల ప్రజలకు వివిధ రకాల అంటే తక్కువ దూరం, సుదూర, రిజర్వేషన్‌తో కూడిన, రిజర్వేషను లేని ప్రయాణాన్ని సరసమైన ఛార్జీలతో అందించేందుకు భారతీయ రైల్వే కట్టుబడి ఉంది. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా 102 వందేభారత్ రైళ్ళు నడుపబడుతున్నాయి. మార్చి 31, 2024 నాటికి రెండు కోట్ల 15 లక్షల కన్నా ఎక్కువ మంది ప్రయాణికులను తమ తమ గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా వందేభారత్ రైళ్ళు అత్యంత ప్రజాదరణను పొందినవని చెప్పుకునేందుకు ఒక నిదర్శనం. 7వ మే, 2024 తేదీన వందేభారత్ రైళ్ళలో ప్రయాణించిన వారి సంఖ్య 98 శాతంగా నమోదయ్యింది. 2024'25 ఆర్థిక సంవత్సరంలో 7వ మే వరకు ఈ రైళ్ళ ఆక్యుపెన్సీ రేషియో 103 శాతంగా నమోదవగా .. 2022'23 మరియు 2023'24 ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం ఆక్యుపెన్సీ రేషియో 96 శాతంగా నమోదయ్యింది. ఈ రైళ్ళలో అత్యంత సౌకర్యవంతంగా ప్రయాణం గాలిలో తేలియాడుతున్న అనుభూతిని కలిగిస్తున్న కారణంగా ప్రజలు వీటిలో ప్రయాణానికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతోంది. ఒక విధంగా చెప్పాలంటే, వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అభివృద్ధికి, ఆధునికతకు, సుస్థిరతకు మరియు స్వావలంబనకు చిహ్నంగా మారుతున్నాయి.

**వందేభారత్ ద్వారా దేశవ్యాప్తంగా 284 జిల్లాల అనుసంధానం:**

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ద్వారా దేశవ్యాప్తంగా 284 జిల్లాలు అనుసంధానించబడగా, ఈ సంఖ్య భవిష్యత్తులో మరింత పెంపుదలను నమోదు చేసుకోగలదు. ప్రస్తుతానికి రైల్వే నెట్‌వర్క్‌లో 100 మార్గాల్లో మొత్తం 102 వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు సేవలను అందిస్తున్నాయి. ఒక్క సంవత్సరంలో భూమి చుట్టుకొలతను 310 సార్లు చుట్టివచ్చిన

**వందేభారత్ రైళ్ళు:**

2023'24 ఆర్థిక సంవత్సరంలో వందేభారత్ రైళ్ళు భూమి చుట్టుకొలతను సుమారుగా 310 సార్లు చుట్టి వచ్చినంతటి దూరాన్ని ప్రయాణించాయని చెప్పవచ్చు. ప్రస్తుతం వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లకు ప్రయాణికుల నుండి వస్తున్న ఆదరణ దృష్ట్యా త్వరలోనే స్లీపర్ రైళ్ళను కూడా ప్రవేశపెట్టే దిశగా అత్యంత వేగంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

**వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్న అంశాలు:**

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లలోని అన్ని బోగీలు ఆటోమేటిక్ డోర్లు, జిపిఎస్ ఆధారిత ప్రయాణికుల సమాచార వ్యవస్థ, వై'ఫై సేవలు మరియు అత్యంత సౌకర్యవంతమైన సీట్లతో నిర్మించబడ్డాయి. ఇక, ఎగ్జిక్యూటివ్ కోచ్‌లలో 180 డిగ్రీలు తిరుగగల స్వివెల్ సీట్ల అదనపు సౌకర్యం గలదు. ప్రయాణికులకు వేడి వేడి ఆహార పదార్థాలను, శీతల పానీయాలను అందించేందుకుగాను అన్ని బోగీలలో ప్యాంట్రీ సౌకర్యం ఏర్పాటు చేయబడడమే కాకుండా, వేగం, భద్రత మరియు సౌకర్యవంతమైన ప్రయాణం ఈ రైళ్ళకు చిరునామాగా నిలుస్తున్నాయి. కర్బన ఉద్గారాలను మరింతగా తగ్గించేందుకుగాను ఈ రైళ్లలో శక్తి పునరుత్పాదక బ్రేకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడిరది. శబ్దరహిత బోగీలు ఈ రైళ్ళ యొక్క మరో ప్రత్యేకత. అంతేకాకుండా, ఈ రైళ్ళలో స్వచ్ఛమైన గాలిని అందించేందుకు వీలుగా బోగీల పైకప్పులో ఫోటో'క్యాటలిటిక్ అల్ట్రావయొలెట్ ఎయిర్ ప్యూరిఫికేషన్ వ్యవస్థతో కూడిన ప్యాకేజీ యూనిట్ (ఆర్ఎంపియు) ఏర్పాటు చేయబడినది.

# నేను కాంగ్రెస్ లో లేను...

హైదరాబాద్: తాపురం ప్రచారానికి రావాలని పవన్ కల్యాణ్ ఎప్పుడూ కోరుకోలేదని.. తన కంఫర్ట్ కే వదిలేస్తాడని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. పిఠాపురంలో చిరంజీవి ప్రచారం చేస్తారనేది మీడియా సృష్టించినదేనని తాను ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. ఢిల్లీలో పద్మ విభూషణ్ అందుకున్న తర్వాత హైదరాబాద్ తిరిగి వచ్చిన ఆయన మీడియాతో మాట్లారు. ఈ సందర్భంగా రాజకీయ అంశాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఉండాలనుకుంటున్నానని చెప్పారు. వ్యక్తిగతంగా తన మిత్రులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశానని.. పవన్ లాంటి నేతలకు ప్రజలు అండగా ఉండాలని అడగడానికే వీడియో విడుదల చేశానన్నారు. ఈ సమయంలో కొంత మంది ప్రతినిధులు మీరు కాంగ్రెస్ లో ఉన్నారా అని ప్రశ్నించారు. చిరంజీవి తాను కాంగ్రెస్ లో లేనని చేతులు ఊపుతూ వెళ్లిపోయారు. నిజానికి చిరంజీవి రాజ్యసభ సభ్యత్వం ముగిసిన తర్వాత రాజకీయాల జోలికి రాలేదు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల నుంచి విరమించుకున్నట్లుగా కూడా ప్రకటించారు. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం.. చిరంజీవి తమ పార్టీలో ఉన్నారని చెప్పుకుంటూ ఉంటారు. ఇటీవల పవన్ కల్యాణ్ జనసేన పార్టీకి రూ. ఐదు కోట్ల విరాళాన్ని చిరంజీవి ఇచ్చారు. ఈ సందర్భంగా కొంత మంది కాంగ్రెస్ నేతలు.. ఈ విషయాన్ని తమ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తామని ప్రకటనలు చేశారు. తిరుపతికి చెందిన చింతామోహన్ ప్రతీ సారి చిరంజీవి ప్రస్తావన తీసుకు వస్తూంటారు. ఆయన కాంగ్రెస్ లో మళ్లీ యాక్టివ్ అయితే.. ముఖ్యమంత్రి పదవి వస్తుందని చెప్పేవారు. కానీ కానీ చిరంజీవి ఎప్పుడూ ప్రత్యక్ష రాజకీయాల జోలికి రాలేదు. 2019 ఎన్నికలకు ముందు చిరంజీవి ఫ్యాన్స్ అందరూ జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిరంజీవి ఇక ప్రత్యక్ష రాజకీయాల్లోకి రారని పవన్ కూడా ప్రకటించారు. చిరంజీవి కూడా ఆ మాటకే కట్టుబడి ఉన్నారు. ఆయనకు బీజేపీ నుంచి పలుమార్లు ఆఫర్లు వచ్చినప్పటికీ రాజకీయాల్లోకి వచ్చేది లేదని తెగేసి చెప్పారు. వైఎస్ఆర్‌సీపీ కూడా ఆయనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసినట్లుగా ప్రచారం జరిగింది. కానీ చిరంజీవి అలాంటిదేమీ లేదని.. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం లేదని ఎప్పుడో స్పష్టం చేశానన్నారు. అయితే చిరంజీవి ఓ సినిమాలో డైలాగ్ చెప్పినట్లుగా రాజకీయాలకు ఆయన దూరమైనా రాజకీయాలు మాత్రం ఆయన చుట్టూనే తిరుగుతూ ఉన్నాయి

# గోమాసకు మద్దతుగా బీజేపీ ప్రచారం

## మోడీ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

జగిత్యాల: పెద్ద పెల్లి బిజెపి పార్టీ అభ్యర్థి గోమాత శ్రీనివాస్ కి మద్దతుగా రాములపల్లి, నామాపూర్, ఎల్లాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ కూలీలను కలిసి మజ్జిగ వితరణ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాతనే గ్రామీణ ప్రాంతాలు వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం తదితర రంగాలు అభివృద్ధి చెందాయని ఒకప్పుడు విదేశాల్లో తయారైన వస్తువులు దిగుమతి చేసుకునే వారమని ప్రస్తుతం ఆత్మ నిర్భర భారత్ పేరుతో ప్రధానమంత్రి మోడీ చొరవతో నేడు భారతదేశంలో ఉత్పత్తి అయిన వస్తువులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని అన్నారు. అంతేకాకుండా మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్ల నిర్మాణం ఉచిత సిలిండర్ల పంపిణీ ఉచిత రేషన్ పంపిణీ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం బేటి బచావో బేటీ పడావో, కౌశల్ యోజన లాంటి పథకాలు ప్రవేశపెట్టారని అన్ని రంగాలలో మహిళలు రాణించడం కోసం 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళలకు సముచితమైనటువంటి స్థానం ఇచ్చారని అన్నారు. మోడీ హాయంలో రక్షణ రంగం పటిష్టంగా ఉన్నది కాబట్టి భారతదేశ ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఉన్నారని గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దేశంలో ఎక్కడ ఎప్పుడు బాంబులు పేలుతాయో ఏం జరుగుతు ందో తెలియని అయోమయంలో ఉండేవారని అన్నారు. బిజెపి అధికారం లోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ప్రజలను కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని స్వయంగా అంబేడ్కరే మళ్లీ పుట్టి రిజర్వేషన్లు రద్దు చేయాలని కోరిన చేయనివ్వమని చేయబోమని మోడీ స్పష్టం చేసిన విషయం తెలుసుకో వాలని అన్నారు.. హిందువుల 500 సంవత్సరాల చిరకాల స్వప్నం అయోధ్యలో భవ్యమైన రామ మందిరం నిర్మాణం జరిగితే కాంగ్రెస్ జీర్ణించుకోలేక బిజెపి దేవుడి పేరు మీద ఓట్లు అడుక్కుంటుందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగుల కొమురెల్లి, పల్లె మోహన్ రెడ్డి, రాచర్ల అంజి, కదారి జనార్దన్, నీలం సంజీవ్, అడప అనిల్, కుంట మురళి, కదారి హన్మాండ్లు, ఎం. మల్లేష్, కే. శ్రీధర్, నీలం మల్లేష్, లింగయ్య, బొద్దుల సాంకేత్, కట్ల మహేందర్, బాదినవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

# దుమ్ము రేపుతున్న లేడీస్ సింగమ్స్

హైదరాబాద్: హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల వేళ 8 మంది లేడీ పోలీస్ బాస్‌లు ప్రత్యేకతను చాటుకుంటున్నారు. దేశంలోనే అత్యంత పెద్ద నియోజకవర్గం మల్కాజ్ గిరితో పాటు అత్యంత క్రిటికల్ నియోజకవర్గం హైదరాబాద్ లోకసభ నియోజకవర్గం, చేవెళ్ల, నల్లగొండ, సికింద్రాబాద్ నియోజకవర్గంలోని కీలక జోన్లలో వారు పోలీస్ బాస్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రచార కార్యక్రమాలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి, ఇంకా ఇతర రాష్ట్రాల సీఎంల సభలు, ర్యాలీలలో ఏ చిన్న సంఘటనలు జరగకుండా విధులు నిర్వహిస్తున్న ఈ లేడీ పోలీస్ ఆఫీసర్లు ఇప్పుడు నగర ప్రజల అభినందనలను పొందుతున్నారు. వారి జోన్లలో జరిగే నేరాల నియంత్రణతో పాటు, శాంతి భద్రతల నిర్వహణలో అందరితో సమన్వయం పర్చుకుంటూ విజయవంతంగా ముందుకు సాగుతున్నారు. మరో వైపు ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, అల్లరి మూకాలను కంట్రోల్ చేసే విధంగా చర్యలు తీసుకుంటూ ఓటర్లకు ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తునారు. నిరంతరం అలర్ట్‌గా ఉంటు కింది స్థాయి సిబ్బంది వెంట ఉండి లోపాలు లేకుండా భద్రత ఏర్పాట్లను చేస్తున్నారు. దీంతో ఇప్పుడు ఈ లేడీ పోలీస్ సింగాలు నగర ప్రజలకు ఆదర్శంగా మారారు. మా పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి.. చట్ట పరిధిలో పని చేయాలి.. రూల్స్ అతిక్రమిస్తే నో కాంప్రమైజ్ అంటున్నారు. నిబంధనల ప్రకారం పని చేయడమే మాకు శక్తి, మా బలం అంటున్నారు లేడీ పోలీస్ బాస్‌లు. ఈ లేడీ బాస్‌లు ఎవరంటే.. నార్త్ జోన్ డీసీపీ –రోహిణి ప్రియదర్శిని, మల్కాజిగిరి జోన్ డీసీపీ –పద్మజ , సౌత్ – ఈస్ట్ జోన్ డీసీపీ – జానకి, మేడ్చల్ డీసీపీ– నితిక పంత్, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ – రష్మీ పెరుమాల్, సౌత్ జోన్ డీసీపీ –స్నేహ మెహరా, సైబరాబాద్ ఎస్బీ డీసీపీ సాయి శ్రీ, మహేశ్వరం డీసీపీ – సునీతారెడ్డి, హైదరాబాద్‌లో ఇంత మంది మహిళ పోలీస్ అధికారులు వారి జోన్లలోని శాంతి భద్రతలతో పాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే ఛాలెంజ్‌ను స్వీకరించి పనిచేస్తుండడం ఇప్పుడు డిపార్ట్మెంట్‌లో ఓ స్పెషల్ టాక్‌గా నిలుస్తోంది.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై మరోసారి హాట్ కామెంట్స్ చేసిన బండి సంజయ్

కరీంనగర్: ఎంపి బండి సంజయ్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్...నన్ను ఓడించేందుకు ముస్లింలంతా ఒక్కటి కావాలంటావా? హిందువుల ఓట్లు నీకు అక్కర్లేదా? 20 శాతం ఓట్లు కోసం 80 శాతం హిందువులను కించపరుస్తావా ? హిందువులారా.... మీ సత్తా ఏందో కేసీఆర్ కు మళ్లీ రుచి చూపించండని అన్నారు. కేసీఆర్... నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా. వినోద్ ఓడిపోతే... బీఆర్ఎస్ ను మూసేసి రాజకీయ సన్యాసం చేస్తావా? నా వెనుక 80 శాతం హిందువులున్నారు. బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు బుద్ధి చెప్పండి. కేటీఆర్ నోటి నుండి జై శ్రీరాం మాటే రాదు. కరీంనగర్ వేదికగా మత చిచ్చు పెట్టేందుకు కేసీఆర్ చేస్తున్న కుట్ర ఇది. ఓట్ల కోసం సర్జికల్ స్ట్రయిక్స్ చేసిన సైనికులనే అవమానిస్తవా? కేసీఆర్ లాంటి గలీజు లీడర్ ఇంకొకరు లేరు. కేసీఆర్ లాంటి ఎమోషనల్ బ్లాక్ మెయిలర్ ఈ ప్రపంచంలోనే లేరు. ఎమోషనల్ బ్లాక్ మెయిల్ తో 1400 మంది ప్రాణాలను బలిగొన్న రాక్షసుడివి నువ్వే. ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతిపరుడివి కేసీఆరే. రూ.లక్ష కోట్ల అవినీతి బయటపడుతుందనే భయంతో కాళేశ్వరంపై డీపీఆర్ ఇవ్వకుండా జాతీయహోదా పేరుతో కేంద్రాన్ని బదనాం చేయాలనుకునే **మోసగాడు కేసీఆరే.** ఎందుకూ పనికిరాకుండా పోయిన కాళేశ్వరం ప్రాజెక్టును చిన్న సమస్యగా చిత్రీకరిస్తున్న దగుల్బాజీ కేసీఆర్. తెలంగాణకు కేంద్రం రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులిచ్చిన చరిత్ర మోదీదే. ×కేంద్రం ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా? చర్చకు సిద్ధమైతే... పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ఆధారాలు నిరూపిస్తాం. కేసీఆర్ తో కుమ్మక్కైన కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు కాంగ్రెస్ యత్నం చేస్తోంది. ఇవన్నీ ప్రశ్నిస్తుంటే.. నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నన్ను ఓడించేందుకు వందల కోట్లు ఖర్చు పెడుతున్నయ్. ఓటుకు రూ.5 వేలు ఒకరు. రూ.2 వేల చొప్పున మరొకరు పంచుతున్నయ్. అయినా కరీంనగర్ ప్రజలంతా నావైపే ఉన్నారు. సిరిసిల్ల నేతన్నల చావులకు కారణం మీరే కదా. బతుకమ్మ బకాయిలివ్వకుండా అరిగోస పెడుతున్నది మీరే కదా? విద్యుత్ బిల్లుల్లో, యార్న్ పై సబ్సిడీ ఇవ్వకుండా సాంచాలు మూతపడేలా చేసింది మీరే కదా? రైతులు పంట నష్టపోతే పరిహారం కూడా ఇవ్వలేని మీరా మాట్లాడేది? తెలంగాణకు కేంద్రం నుండి నిధులు తెచ్చే బాధ్యత మాది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది. కేటీఆర్ సభలో ప్రశ్నించిన హిందుత్వ వాదుల అరెస్ట్ ను ఖండిస్తున్నానని అన్నారు.

# చివరి గంటలు...

# ప్రచారంతో హోరెత్తుతున్న ప్రాంతాలు

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మిగిలింది ఇక కొన్ని గంటలే..?ఈ నెల 13వ తేదీన లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచా రం 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. ఈ గంటల వ్యవధిలో అన్ని పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామం, పట్టణం మైకులతో హోరెత్తుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ వాహనాలను ఏర్పాటు చేసుకొని డీజే మోతలతో వివిధ రకాల పాటలను ప్రచారం చేస్తున్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో తిరుగుతూ ప్రజలకు పాటల ద్వారా అభివృద్ధిని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూడు ప్రధాన పార్టీలు బహిరంగ సభలు, రోడ్ షోలతో హోరెత్తిస్తున్నాయి. ఆయా పార్టీల నాయకత్వం రోజుకు రెండేసి నియోజకవర్గాలను చుట్టేస్తూ బలమైన వర్గాలే లక్ష్యంగా హామీలు గుప్పిస్తున్నాయి. మరోపక్క గడువులోగా అధిష్టాన పెద్దలతో బహిరంగ సభల నిర్వహణ ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకొనే వ్యూహాలను అన్ని పార్టీలు అమలు చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అధినేతలు అన్ని జిల్లాలో పర్యటిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయగా, గడువు దగ్గర పడుతుండటంతో ప్ర ధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకూ నిత్యం సమావేశాలతో బిజీబిజీగా ఉంటున్నారు. నిత్యం ఓటర్లను కలవడానికి అభ్యర్థులు ఉదయం నుంచే తిరుగుతున్నారు. ఎండలు మండుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలు, పట్టణాల్లో ద్వితీయ శ్రేణి నాయకులతో ప్రచారం చేయిస్తున్నారు. అలాగే రాత్రి సమయాల్లో మున్సిపాలిటీల్లోని ప్రధాన కూడళ్లలో కార్నర్ మీటింగ్‌లు పెడుతూ అభ్యర్థు లు ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రధాని నరేంద్రమోడీ, సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ వారివారి పార్టీలఅభ్యర్థులకు మద్ధతుగా పలుసార్లు ప్రచారం నిర్వహించారు. సమయం దగ్గరపడిన కొద్ది అభ్యర్థులందరూ ప్రజాక్షేత్రంలోనే ఉంటున్నారు. పలు నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం ప్రచారంలో పాల్గొనడం విశేషం. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తు న్నారు. ప్రతి ఇంటికి వెళ్లి తమకు మద్ధతు ఇవ్వాలని వారు కోరుతు న్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గతంలో వారు చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పార్టీ ఈ నాలుగు నెలల్లో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బిజెపి అభ్యర్థి కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రతి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు, తమకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తుండడం విశేషం. ఒకరిని మించి ఒకరు ప్రచారం చేస్తూ ప్రతి నిమిషం ప్రజల్లోనే గడుపుతూ అభ్యర్థులు ప్రజా క్షేత్రంలో ఉంటున్నారు. ఎండలతో ఉష్ణోగ్రతలు పెరిగి సభలు, ప్రచార కార్యక్రమాలకు ఇబ్బందిగా మారడంతో సభలు, సమావేశాలకు జనసమీకరణ, నిర్వహణ అభ్యర్థులకు కష్టతరంగా మారింది. ఇన్ని రోజులుగా ఉదయం వేళల్లో ప్రాంగణాల్లో సభలను అభ్యర్థులు నిర్వహించు కుంటూ వచ్చారు. ప్రచారానికి గడువు దగ్గర పడుతుండ టంతో సాయంత్రం రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. చీకటి పడ్డాక ప్రచార సమయం ముగిసే వరకు అభ్యర్థులు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. గడువు దగ్గరపడే కొద్దీ ఎండను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే రోజువారి ప్రణాళిక మేరకు ఆయా గ్రామాలకు వెళ్లి ఉపాధి కూలీలు, రైతులను కలుస్తున్నారు. ఓటర్లపై ప్రభావంచూపే అంశాలపై దృష్టి పెట్టాయి. బలాన్ని పెంచుకొనే క్రమంలో ఇతర పార్టీల్లో అసంతృప్తులకు గాలం వేస్తూ చేరికలను ప్రోత్సహిస్తు న్నాయి. బలమైన సామాజికవర్గాల్లో పెద్ద మనుషు లను మూడు పార్టీల అభ్యర్థులు కలుస్తూ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తు న్నారు.

# హాయ్ కాంగ్రెస్ అంటున్న టీపీసీసీ

హైదరాబాద్: లాస్ట్ రౌండ్ ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేయాలని టీపీసీసీ అనుబంధ సంఘాలన్నింటికి సూచించింది. ఎన్ఎస్ యూఐ, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్నారై సెల్స్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల విభాగాలతో పాటు అన్ని కుల సంఘాలు, ఫెడరేషన్లు ఎన్నికల క్యాంపెయిన్ పాల్గొనాలని పేర్కొంది. చివరి మూడు రోజుల్లో అన్ని గ్రామాలను చుట్టేయాలని టీపీసీసీ ఆదేశాలిచ్చింది. ఇంటింటికి 'హాయ్ కాంగ్రెస్' పేరిట ఎన్నికల ప్రచారం జరగాలని నొక్కి చెప్పింది. జిల్లా కమిటీలతో సమన్వయమై, ఎక్కడికక్కడ గ్రామాలన్నీ కాంగ్రెస్ మయం చేయాలని అన్ని జిల్లాలకు సూచనలు ఇచ్చారు. వార్ రూమ్ నుంచి యాక్షన్ ప్లాన్ జిల్లా నేతలకు చేరింది. ప్రచారంతో పాటు పోల్ మేనేజ్‌మెంట్, కో ఆర్డినేషన్, నేతల మధ్య విభేధాలు రాకుండా జాగ్రత్త పడాలని టీపీసీసీ కోరింది. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలన్నింటి నుంచి జిల్లాకు ఒకరు చొప్పున మానిటరింగ్ చేయాలని స్పష్టం చేసింది. ఇంత కాలం ప్రచారం చేసింది ఒక ఎత్తయితే.. చివరి మూడు రోజుల ప్రచారం సత్ఫలితాలను తీసుకురావడంలో మేలు చేస్తుందని టీపీసీసీ కీలక నేతలు అనుబంధ సంఘాలకు వివరించారు. దీంతో అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ సెగ్మెంట్ లలో ప్రచారానికి రెడీ అయ్యారు. కుల సంఘాలు, యూత్, రైతులతో మీటింగ్‌లు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోరనున్నారు. రాష్ట్రంలో 14 సీట్లు పక్కా అని సీఎం నుంచి మంత్రుల వరకు ప్రతి రోజు చెబుతున్నారు. ఇప్పుడు ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు రోజుకో కొత్త స్ట్రాటజీని ఇంప్లిమెంట్ చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. కొన్ని చోట్ల బీజేపీ, బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ లీడర్లతో ఇంటర్నల్ పాలిటిక్స్ కు చొరవ చూపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే సాధారణ పబ్లిక్‌ను కన్విన్స్ చేయగలిగితే పార్టీ పెట్టుకున్న టార్గెట్‌ను చేరుకోవచ్చని నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో చివరి మూడు రోజుల పాటు గాంధీభవన్‌లోని పార్టీ అనుబంధ విభాగాలు, నేతలు, జిల్లా కమిటీ, కో ఆర్డినేషన్ టీమ్‌లన్నీ ప్రచారంలో నిమగ్నం కానున్నాయి. అనుబంధ సంఘాల ప్రణాళికను సంపూర్ణంగా సక్సెస్ చేసేందుకు గాంధీభవన్ లోని వార్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు ఆదేశాలు అందనున్నాయి.

# కేసీఆర్‌పై గుర్రుగా కమ్మ లీడర్లు..

హైదరాబాద్, మే 10, (న్యూస్ పల్స్): బీఆర్ఎస్ పార్టీ పట్ల కమ్మ సామాజిక వర్గం ఓటర్లు వ్యతిరేకంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా చంద్రబాబు పట్ల బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానమే అందుకు కారణమని తెలుస్తున్నది. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే చాన్స్ ఉందని ఇటీవల కేసీఆర్ ప్రకటించడాన్ని కమ్మ సామాజిక వర్గం లీడర్లు జీర్ణించుకోలేక పోతున్నట్టు తెలుస్తున్నది. దీంతో లోక్ సభ ఎన్నికల్లో గంపగుత్తగా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేసే చాన్స్ ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా ఏపీ మాజీ సీఎం చంద్రబాబు విషయంలో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరును కమ్మ సామాజిక వర్గం లీడర్లు తప్పుపడుతున్నారు. ఈ మధ్య మాజీ సీఎం కేసీఆర్ ఓ టీవీ చానల్ డిస్కషన్‌లో 'ఏపీలో జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది' అని ప్రకటించారు. దీంతో జగన్ గెలుపు కోసం కేసీఆర్ పరోక్షంగా సాయపడుతున్నారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబుకు వ్యతిరేకంగా పనిచేసిందని గుర్తు చేస్తున్నారుఅసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసింది. ఈ అరెస్టను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో ఉన్న బాబు మద్దతుదారులు, కమ్మ సామాజిక వర్గం లీడర్లు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎలాంటి నిరసనలకు అనుమతి ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై అప్పట్లోనే కమ్మ కుల పెద్దలు సమావేశమై బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయానికి వచ్చినట్టు ప్రచారం జరిగింది. ప్రస్తుత ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ సీటును తమ సామాజిక వర్గానికి ఇవ్వాలని కమ్మ లీడర్లు చివరి వరకు కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. కానీ, స్థానిక రాజకీయ కారణాలతో ఆ సీటును రఘురామరెడ్డికి కేటాయించారు. ఈ నిర్ణయాన్ని కమ్మ లీడర్లు అందరూ తప్పుపట్టారు. దీంతో ఈ ఎన్నికల్లో ఆ సామాజిక వర్గం లీడర్లు కాంగ్రెస్‌కు సహకరిస్తారా..? లేదా..? అనే అనుమానాలు నెలకొన్నాయి. కానీ బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుతో ఆ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు సపోర్ట్ ఇవ్వకుండా, కాంగ్రెస్ అభ్యర్థి వైపు మొగ్గుచూపుతున్నట్టు టాక్ ఉంది.

# గుజరాత్ టైటాన్స్ సారథికి భారీ జరిమానా..



హైదరాబాద్: గుజరాత్ టైటాన్స్ సారథి శుభమన్ గిల్‌కు రూ. 24 లక్షల భారీ జరిమానా పడింది. స్లో ఓవర్ రేట్ కారణంగా ఈ భారీ ఫైన్ వేశారు. అహ్మదాబాద్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. కాగా, ఈ సీజన్‌లో ఇలా స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడం ఆ జట్టుకు ఇది రెండోసారి.

దీంతో కెప్టెన్‌తో సహా 11 మంది ఆటగాళ్లకు కూడా జరిమానా వేయడం జరిగింది. వీరితో పాటు ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. 11 మంది ప్లేయర్లకు రూ. 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం ఫైన్ వేస్తారు. ఈ రెండింటిలో ఏది తక్కువగా ఉంటే దాన్ని వసూలు చేయడం జరుగుతుంది. ఇక శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సీఎస్‌కేను 35 పరుగుల తేడాతో గుజరాత్ చిత్తు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ .. ఇద్దరూ శతకాలతో చెలరేగారు. గిల్ 55 బంతుల్లో 104 పరుగులు చేయగా.. సుదర్శన్ 51 బంతుల్లో 103 రన్స్ చేశాడు. ఈ ద్వయం ఏకంగా రికార్డుస్థాయిలో 210 పరుగుల భాగస్వామ్యం అందించింది. ఇక ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన జీటీ 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో ఉంటే.. చెన్నై 12 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# సెర్బియా స్టార్ జకోవిచ్ తలపై పడిన వాటర్ బాటిల్..



ప్రపంచ నంబర్ వన్, సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ కు షాకింగ్ అనుభవం ఎదురైంది. ఇటలీలోని రోమ్ లో జరుగుతున్న ఇటాలియన్ ఓపెన్‌లో అతడి తలపై వాటర్ బాటిల్ పడింది.

మ్యాచ్ అనంతరం ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్ ఇస్తున్న సమయంలో అనుకోకుండా వాటర్ బాటిల్ వచ్చి నేరుగా జకోవిచ్ తలకు తగిలింది. జకోవిచ్ ఇటాలియన్ ఓపెన్‌లో శుక్రవారం ఫ్రాన్స్‌కు చెందిన కొరెంటిన్ మౌటెట్‌పై రెండో రౌండ్‌లో విజయం సాధించాడు. అనంతరం కోర్టును వీడుతూ..

ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్ ఇస్తున్నాడు. ఆ సమయంలో ఓ వ్యక్తి బ్యాగ్‌లోంచి అనుకోకుండా వాటర్ బాటిల్ జారి నేరుగా జకోవిచ్ తలపై పడింది. దీంతో అతడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన అధికారులు అతడికి సాయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

ఈ ఘటనపై టెన్నిస్ స్టార్ ఎక్స్ వేదికగా స్పందించారు. అనుకోకుండా ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం తాను బాగున్నానని, హొటల్ గదిలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఐస్ ప్యాక్‌తో కాస్త రిలీఫ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆదివారం జరగబోయే మ్యాచ్‌లో కలుద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

# సీఎస్‌కే ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం.. గుజరాత్‌పై పరాభవం

## గిల్, సాయి సూపర్ సెంచరీలు

## రికార్డు భాగస్వామ్యంతో చెన్నైకు చెక్



ప్లేఆఫ్స్ ఆశలు అడుగంటినా 'పోరాడితే పోయేదేమీ లేదు' అన్న సూత్రాన్ని తూ..చా తప్పకుండా పాటించిన గుజరాత్ జెయింట్స్.. మోతేరాలో దుమ్మురేపే ప్రదర్శనతో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)కు షాకిచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన జెయింట్స్‌కు గిల్, సాయి..చెన్నై బౌలర్లపై ఆకలిగొన్న సింహాల్లా విరుచుకుపడి ఆ జట్టు ఎదుట కొండంత లక్ష్యాన్ని నిలిపారు. ఛేదనలో చెన్నై ఆరంభంలోనే చేతులెత్తేసి ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. మరో రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి ఉన్న ఆ జట్టు రెంటికి రెండూ నెగ్గితేనే నాకౌట్ అవకాశాలుంటాయి.

%ఖరా% ఎ అహ్మదాబాద్: ప్లేఆఫ్స్ రేసులో లేకున్నా గుజరాత్ జెయింట్స్ సొంత ఇలాఖాలో మాత్రం ఆకాశమే హద్దుగా రెచ్చిపోయింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ అవకాశాలను దెబ్బతీస్తూ ఆ జట్టును 35 పరుగుల తేడాతో ఓడించింది. దొరికిన బంతిని దొరికినట్టు బాదిన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' శుభ్‌మన్ గిల్ (55 బంతుల్లో 104, 9 ఫోర్లు, 6 సిక్సర్లు), సాయి సుదర్శన్ (51 బంతుల్లో 103, 5 ఫోర్లు, 7 సిక్సర్లు) రికార్డు భాగస్వామ్యం (210)తో మోతేరాను మోతెక్కించడంతో మొదట బ్యాటింగ్ చేసిన ఆ జట్టు 20 ఓవర్లలో 231/3 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం భారీ ఛేదనలో చెన్నై పోరాడినా ఆ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులే చేయగలిగింది. డారిల్ మిచెల్ (34 బంతుల్లో 63, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), మోయిన్ అలీ (36 బంతుల్లో 56, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) పోరాడినా కీలక సమయంలో వికెట్లు కోల్పోయి ఓటమి వైపున నిలిచింది.

## గిల్, సాయి విధ్వంసం

లేక లేక టాస్ గెలిచిన చెన్నై సారథికి ఆ ఆనందం ఎక్కువసేపు నిలువలేదు. గుజరాత్ ఓపెనింగ్ ద్వయం గిల్-సాయి తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడారు. ఈ ఇద్దరి దూకుడుతో జెయింట్స్ 5.3 ఓవర్లలోనే 50 పరుగులు పూర్తిచేసింది. పవర్ ప్లే తర్వాత రెండు ఓవర్ల పాటు స్కోరువేగం కాస్త నెమ్మదించినా అది తుఫాను ముందు ప్రశాంతతే. జడేజా 9వ ఓవర్లో 4, 6 తో అర్ధ సెంచరీ పూర్తిచేసిన సాయి ఆ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సిమర్‌జిత్ 11వ ఓవర్లో 4, 6, 6 సాధించిన అతడు.. శాంట్నర్ 13వ ఓవర్లో ఫోర్, సిక్సర్‌తో 90లలోకి వచ్చాడు. 25 బంతుల్లో అర్ధ శతకం సాధించిన గిల్ కూడా సాయి దూకుడుకు తోడయ్యాడు. మిచెల్ 14వ ఓవర్లో 3 సిక్సర్లతో గేర్ మార్చడంతో గుజరాత్ స్కోరు వాయువేగాన్ని తలపించింది. 12.4 ఓవర్లకే ఆ జట్టు 150 మార్కు దాటింది. సిమర్‌జిత్ 17వ ఓవర్లో రెండో బంతిని స్కేర్ లెగ్ దిశగా మళ్లించిన గిల్ 50 బంతుల్లో శతకాన్ని పూర్తిచేశాడు. ఇదే ఓవర్లో ఆఖరి బంతిని సిక్సర్‌గా మలిచిన సాయి సైతం సెంచరీ సాధించాడు.ఐపీఎల్‌లో గిల్‌కు ఇది ఆరో శతకం కాగా సాయికి మొదటిది. తుషార్ 18వ ఓవర్లో ఈ ఇద్దరూ ఔట్ అయ్యారు.ఆఖర్లో మిల్లర్ (16) ఆశించిన స్థాయిలో హిట్టింగ్ చేయలేదు.

## చెన్నై ఆదినుంచే..

కొండంత లక్ష్యాన్ని కరిగించేందుకు క్రీజులోకి వచ్చిన చెన్నై బ్యాటర్లు ఆరంభంలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయి తడబడ్డారు. తొలి ఓవర్లోనే రచిన్ (1) రనౌట్ కాగా రహానే (1) మళ్లీ విఫలమయ్యాడు. రుతురాజ్ (0) క్యాచ్‌ను బౌండరీ లైన్ వద్ద రషీద్ ఖాన్ అద్భుతంగా అందుకోవడంతో 3 ఓవర్లకు చెన్నై స్కోరు 10/3గా ఉంది. ఈ క్రమంలో మిచెల్, అలీ చెన్నైని ఆదుకున్నారు. ఈ జోడీ వికెట్ల పతనాన్ని అడ్డుకోవడమే గాక గుజరాత్ బౌలర్లను దీటుగా ఎదుర్కొని 57 బంతుల్లోనే 109 పరుగులు జోడించింది. 27 బంతుల్లోనే మిచెల్ ఫిఫ్టీ సాధించాడు. నూర్ అహ్మద్ 11వ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టిన మోయిన్ అలీ చెన్నైని పోటీలోకి తెచ్చాడు. కానీ మోహిత్ శర్మ వరుస ఓవర్లలో ఈ ఇద్దరినీ పెవిలియన్‌కు పంపడమే గాక సీఎస్‌కే భారీ ఆశలు పెట్టుకున్న దూబే (21)ను ఔట్ చేసి ఆ జట్టు ఆశలపై నీళ్లు చల్లాడు. జడేజా (18), శాంట్నర్‌ను రషీద్ ఒకే ఓవర్లో ఔట్ చేశాడు. ధోనీ (11 బంతుల్లో 26 నాటౌట్, 1 ఫోర్, 3 సిక్సర్లు) ఆఖరి దాకా క్రీజులో ఉన్నా అతడి మెరుపులు చెన్నై ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించాయి.

1 తొలి వికెట్‌కు ఇది రెండో అత్యుత్తమ భాగస్వామ్యం. డికాక్-రాహుల్ (210) రికార్డును గిల్-సాయి సమం చేశారు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో ఏ వికెట్‌కు అయినా ఇది మూడో అత్యుత్తమ పార్ట్‌నర్‌షిప్.

2 ఒక మ్యాచ్‌లో ఇద్దరు భారత ఓపెనర్లు సెంచరీలు చేయడం ఈ లీగ్‌లో ఇదే ప్రథమం.

3 ఒకే ఇన్నింగ్స్‌లో ఇద్దరు బ్యాటర్లు సెంచరీలు చేయడం ఐపీఎల్‌లో ఇది మూడోసారి. గతంలో ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ ఈ ఘనతలు సాధించాయి.

సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లలో 231/3 (గిల్ 104, సాయి 103, తుషార్ 2/33)

చెన్నై: 20 ఓవర్లలో 196/8 (మిచెల్ 63, అలీ 56, మోహిత్ 3/31, రషీద్ 2/38)

# తొలిసారి తనలోని బాధను బయటపెట్టిన రోహిత్ శర్మ! సంచలన వీడియో లీక్



ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మను తప్పించడంపై క్రికెట్ అభిమానులు ఎంత బాధపడ్డారో, ఆవేశపడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రోహిత్ ప్లేస్‌లో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ప్రకటించిన వెంటనే.. ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు లక్షల మంది ముంబై ఇండియన్స్‌ను అన్‌ఫాలో చేశారు. అలాగే ముంబై ఇండియన్స్ జెర్సీలను తగలబెడుతూ.. తమ నిరసనను వ్యక్తం చేశారు. ఇంత వ్యతిరేకత వస్తుందని బహుషా ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ ఊహించి ఉండదు. రోహిత్‌కి అన్యాయం జరిగిందని.. ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్, రోహిత్ శర్మ ఫ్యాన్స్ హార్దిక్ పాండ్యాను దారుణంగా ట్రోల్ చేశారు. భారత క్రికెట్ చరిత్రలోనే ఓ టీమిండియా ఆటగాడు స్వదేశంలో ఈ రేంజ్‌లో ట్రోలింగ్‌కు గురి కావడం గతంలో ఎప్పుడూ జరగలేదు. ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొని, దేశం పరువుతీసిన వారి విషయంలో కూడా ఇంత వ్యతిరేకత వ్యక్తం కాలేదు. కానీ, రోహిత్ స్థానంలో పాండ్యా కెప్టెన్ అయ్యాడని అతన్ని ఘోరంగా ఆడుకున్నారు.

అయితే.. తనను కెప్టెన్సీ నుంచి తప్పించిన తర్వాత రోహిత్ శర్మ ఎప్పుడూ ఓపెన్‌గా స్పందించలేదు. ఎలాంటి కామెంట్స్ చేయలేదు. ఐపీఎల్ కంటే ముందు.. టీ20 వరల్డ్ కప్ 2024కి బాగా ప్రిపేర్ అవ్వడానికి ఈ ఐపీఎల్ సీజన్‌కు దూరంగా ఉంటున్నట్లు రోహిత్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టి.. వెంటనే డిలీట్ చేసేశాడు. అంతకు మించి.. కెప్టెన్సీ విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అయితే..

తాజాగా కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌తో మాట్లాడుతూ రోహిత్ శర్మ తన మనసులోని బాధనంత వెల్లగక్కాడు. వారి సంభాషణలో రోహిత్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తొలి వారి సంభాషణను తన ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్ చేసిన కేకేఆర్.. వెంటనే దాన్ని డిలీట్ చేసింది. అయినా కూడా ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగవైరల్ అవుతోంది. కేకేఆర్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్ సందర్భంగా కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా రోహిత్ శర్మ, అభిషేక్ నాయర్ కొద్ది సేపు మాట్లాడుకున్నారు. రోహిత్ మాట్లాడుతూ.. 'ఒక్కో ఒక్కో విషయం మారుతోంది. అది వాళ్లపైన ఉంది.. నాకు ఎలాంటి ఫరక్ పడదు. నేను ఎక్కడికి వెళ్లను. ఏది ఏమైనా.. ఇది నా ఇళ్లు. ఆ టెంపుల్ నేను నిర్మించింది. నాకేంటి.. ఇదైతే నా లాస్ట్..' అని రోహిత్ అన్నాడు. రోహిత్ మాటలను బట్టి చూస్తే.. తనను కెప్టెన్సీ నుంచి తప్పించి, పాండ్యాకు ఇవ్వడం, ముంబై ఇండియన్స్ టీమ్ ప్రదర్శన, నెక్స్ట్ ఇయర్ ప్లాన్ గురించి మాట్లాడినట్లు అర్థం అవుతోంది. ముంబై ఇండియన్స్ టీమ్‌లో చాలా విషయాలు మారిపోయాయని, కెప్టెన్సీ మార్పు వల్ల టీమ్ ప్రదర్శనలో చెత్తగా ఉందని, అది వాళ్లు చేసుకుందని, దాంతో నాకేం కాదని అన్నాడు.

అలాగే నేను ముంబైని వదిలి వెళ్లను, అది నా ఇళ్లు. ముంబై అంటే ఇక్కడ ముంబై ఇండియన్స్ టీమ్‌కాదు.. రోహిత్ నివాసం ఉండేది ముంబైలోనే.. అందుకే రోహిత్‌కు ముంబై నుంచి భారీగా అభిమానులు ఉంటారు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ నుంచి తనకు దక్కుతున్న అభిమానం ఎప్పటికీ అలాగే ఉంటుంది, ఎందుకంటే ముంబై నా ఇళ్లు అని రోహిత్ ఉద్దేశం. అలాగే ముంబై ఇండియన్స్ టీమ్ అంత స్ట్రాంగ్ అవ్వడానికి, ఐదు కప్పులు గెలవడానికి కారణం నేను, అది నేను సృష్టించిన సామ్రాజ్యం అని రోహిత్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ టీమ్ చెత్త ప్రదర్శనపై మాట్లాడుతూ.. దాంతో నాకేం సంబంధం లేదు.. అయినా ఇది నా లాస్ట్ సీజన్ ముంబై ఇండియన్స్‌లో అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ వీడియో చూసిన క్రికెట్ అభిమానులు.. రోహిత్ శర్మలో ఇంత బాధ ఉందా అని ఫీల్ అవుతున్నారు. మరి ఈ విషయంలో మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# పాక్‌ని ఓడించడమే కాక.. మ్యాచ్ అయ్యాక ఘోరంగా అవమానించిన ఐర్లాండ్ కెప్టెన్!



టీ20 వరల్డ్ కప్ ముందు పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌కు భారీ షాక్ తగిలింది. మూడు టీ20ల సిరీస్ ఆడేందుకు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్.. శుక్రవారం జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. డబ్లిన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది ఐర్లాండ్. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ అజమ్ 43 బంతుల్లో 57, సైమ్ ఆయూబ్ 29 బంతుల్లో 45, ఇఫ్తికర్ అహ్మద్ 15 బంతుల్లో 37 పరుగులతో రాణించారు. మిగతా బ్యాటర్లు విఫలం అయ్యారు. రిజ్వాన్ 1, అజమ్ ఖాన్, షాదాబ్ ఖాన్ డకౌట్ అయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో యంగ్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. పాకిస్థాన్ నిర్దేశించిన 183 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఐర్లాండ్ 19.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఐర్లాండ్ ఓపెనర్ ఆండ్రీవ్ బల్బర్నీ 77 పరుగులతో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. హ్యారీ టెక్టర్ 36 పరుగులతో రాణించాడు. చివర్లో కాంప్ హెర్(15లి), డెలానీ(10లి) నాటౌట్ గా నిలిచి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. అయితే.. ఈ మ్యాచ్ తర్వాత పాకిస్థాన్ జట్టు పరువు తీసేలా మాట్లాడాడు ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్. తమ దేశానికి వచ్చిన పాకిస్థాన్ టీమ్‌ను తొలి మ్యాచ్‌లోనే ఓడించడమే కాకుండా.. మ్యాచ్ తర్వాత అతను చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. ఇంతకీ స్టిర్లింగ్ ఏమన్నాడో ఇప్పుడు చూద్దాం..

ప్రపంచంలోనే అత్యంత ఫ్లాట్ పిచ్‌లు కలిగిన పాకిస్థాన్ దేశం నుంచి మీరు ఇక్కడి వచ్చి.. ఆడేటప్పుడు.. ఫస్ట్ బ్యాటింగ్ చేస్తే మీకు అర్థం అవుతుంది. మీరు ఏ మాత్రం ఆడగలరో అంటూ పాక్ టీమ్ పరువు తీశాడు స్టిర్లింగ్. పాకిస్థాన్‌లోని పిచ్‌లు ఫ్లాట్‌గా ఉండి.. బ్యాటింగ్‌ను అనుకూలంగా ఉంటాయనే విషయం అందరికీ తెలిసిందే. కానీ, ఐర్లాండ్‌లో అలా కాదు.. ఇక్కడి పిచ్‌లు బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. బౌన్స్, ఇంక స్వింగ్ లభిస్తుంది. ఇక్కడి పిచ్‌లపై ఆడితే.. బ్యాటర్ల అసలు సత్తా ఏంటో బయటపడుతుందని పాల్ ఉద్దేశం. ఈ మాట మ్యాచ్ గెలిచిన తర్వాత చెప్పడం ఇంకా హైలెట్. అప్పటికే మ్యాచ్ ఓడి బాధలో ఉన్న పాకిస్థాన్ టీమ్‌ను స్టిర్లింగ్ కామెంట్స్ మరింత బాధపెట్టి ఉంటాయి. మరి ఈ విషయంలో మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# జైస్వాల్ స్థానానికి ఎసరు పెట్టిన గంగూలీ.. కొత్త ప్రతిపాదన



మరో 21 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మెగాటోర్నీకి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ మహా సమరంలో కప్ లక్ష్యంగా 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి.

గ్రూప్ స్టేజ్ నుంచి సూపర్-8 దశకు చేరుకోవడం భారత్‌కు సులభమే. కానీ సూపర్-8 నుంచి సెమీఫైనల్స్, అక్కడ నుంచి టీమిండియా టైటిల్ సాధించడమే సవాలు.

మరోవైపు బీసీసీఐ ప్రకటించిన భారత జట్టుపై మిశ్రమ స్పందన వస్తోంది. మ్యాచ్ విన్నర్లతో జట్టు అద్భుతంగా ఉందని కొందరు మాజీ క్రికెటర్లు కొనియాడితే, ఎంపిక చేసిన ఆటగాళ్లతో తుదిజట్టు కూర్పును సిద్ధం చేయడం కష్టమని మరికొందరు మాజీలు విమర్శిస్తున్నారు. అయితే టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా ఓపెనింగ్ జోడీలో మార్పులు చేయాలని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సూచించాడు.

యశస్వీ జైస్వాల్‌కు బదులుగా రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లిని ఓపెనర్‌గా పంపించాలని గంగూలీ అన్నాడు. ఐపీఎల్‌లో ఓపెనర్‌గా పరుగుల వరద పారిస్తున్న కోహ్లి అదే స్థానంలో మెగాటోర్నీలో బరిలోకి దిగాలని అన్నాడు. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 47 బంతుల్లో 92 పరుగులు సాధించిన కోహ్లి ఇన్నింగ్స్‌ను దాదా కొనియాడాడు.

"విరాట్ అసాధారణంగా ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో అతడు అద్భుతంగా ఆడాడు. టీ20 వరల్డ్ కప్‌లో కోహ్లిని ఓపెనర్‌గా పంపాలి. భారత జట్టు గొప్పగా ఉంది. అత్యుత్తమ ఆటగాళ్లను ఎంపిక చేశారు. బ్యాటింగ్‌లో లోతుతో పాటు బౌలింగ్ కూడా ఎంతో బాగుంది" అని గంగూలీ అన్నాడు.

అయితే గంగూలీ వ్యాఖ్యలతో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హెడెన్ విభేదించాడు. యశస్వీ జైస్వాల్‌ను ఓపెనర్‌గా పంపించాలని అన్నాడు. కుడి, ఎడమ చేతి వాటం బ్యాటర్లతో ఓపెనింగ్ జోడీ ఉండాలని అన్నాడు. "జట్టు కూర్పులో ఏమైనా మార్పులు చేయాలని భావిస్తే, కోహ్లితో జైస్వాల్‌ను ఓపెనర్లుగా పంపించమని సలహా ఇస్తాను. రోహిత్‌ను నాలుగో స్థానంలో వెళ్లాలని సూచిస్తాను. ఆ స్థానంలో రోహిత్‌కు మెరుగైన రికార్డు ఉంది" అని హెడెన్ పేర్కొన్నాడు.

# 'ఇంపాక్ట్' శాశ్వతం కాదు: బీసీసీఐ కార్యదర్శి జై షా



ముంబై: ఐపీఎల్‌లో గతేడాది ప్రవేశపెట్టిన 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధన సర్వత్రా చర్చనీయాంశమవుతున్న వేళ దీనిపై బీసీసీఐ కార్యదర్శి జై షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ రూల్ శాశ్వతం కాదని, టెస్టింగ్ కోసమే దానిని తీసుకొచ్చామని షా అన్నాడు. ఇంపాక్ట్ ప్లేయర్, వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ వేదిక, టీమిండియా కోచ్ వంటి విషయాలపై షా మాట్లాడాడు.

ఈ సందర్భంగా 'ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను టెస్టింగ్ కోసమే తీసుకొచ్చాం. దానివల్ల మరో ఇద్దరు భారత ఆటగాళ్లకు తుది జట్టులో ఆడే అవకాశం దక్కుతుంది కదా. ఒకవేళ దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే.. ఆటగాళ్లు, ఫ్రాంచైజీలు, నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుటాం' అని షా చెప్పాడు. 2025 డబ్ల్యూటీసీ ఫైనల్ వేదికను భారత్‌కు మార్చేందుకు గాను ఐసీసీతో చర్చిస్తున్నామని, ఈ విషయంలో వాళ్లూ సానుకూలంగా స్పందించారని తెలిపాడు. బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులను ఇషాన్, శ్రేయస్ కోల్పోవడంలో తన పాత్ర ఏమీలేదని, అది అగార్కర్ నిర్ణయమని వెల్లడించాడు. టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ పదవి వచ్చే జూన్‌తో ముగియనున్న నేపథ్యంలో త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని జై షా తెలిపాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**